www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com

akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 225 | బుధవారం 17, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00



AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం



BHUVI

Alkaline Water

Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.

For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321




# గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాచరణ

- రైతుబీమా తరహాలో 5 లక్షల సాయం
- గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాలయం
- గల్ఫ్ కార్మిక సంఘాల నేతలకు సిఎం రేవంత్ హామీ

పేజీ 2లో

గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామని.. తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు.



# రేవంత్ బిజెపిలో చేరడం ఖాయం

- పార్లమెంట్‌లో రెండు సీట్లు కూడా అనుమానమే
- ఈ ప్రభుత్వం ఏడాది ఉంటే మహా ఎక్కువ
- జనం తిరగబడడంతోనే సిఎంలో వణుకుడు మొదలు
- అన్ని జిల్లాల్లో రైతాంగం తిరగబడడం ఖాయం
- పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి
- జహీరాబాద్, మెదక్ సమావేశంలో కెసిఆర్ వ్యాఖ్యలు

పేజీ 2లో

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 2 సీట్ల కంటే ఎక్కువ రావని సర్వే రిపోర్టులు వస్తున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బీజేపీలో కలిసే అవకాశం ఉందని కేసీఆర్ అన్నారు.



# ఇది దగా డీఎస్సీ కాదా..?

పేజీ 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై నిప్పులు చెరిగిన కేటీఆర్

రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని మండిపడ్డారు.



# ఎమ్మెల్సీ కవితకు కోర్టులో మరోసారి చుక్కెదురు..

ఢిల్లీ.అక్షిత ప్రతినిధి :

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవితకు మరోసారి చుక్కెదురు అయ్యింది. ఈడీ కేసు బెయిల్ పిటిషన్‌పై మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు జరగాల్సిన విచారణ వాయిదా పడింది. సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి కావేరి బవేజా సెలవులో ఉండటంతో.. విచారణని వాయిదా వేయడం జరిగింది. ఈనెల 22 లేదా 23 తేదీల్లో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం వాదనలు విననుంది. కాగా.. కవితను రౌస్ అవెన్యూ కోర్టు ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ప్రస్తుతం ఆమె తీహార్ జైల్లో ఉన్నారు.

# భయపడను, మడం తిప్పేది లేదు: మోదీ




పేజీ 2లో

విపక్ష పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడు తున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న వారు ఒక విషయం తెలుసుకోవాలని, సీఏఏ అమలు విషయంలో తాను ఎంతమాత్రం భయ పడేది లేదని, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని చెప్పారు. ఎన్డీయే అభ్యర్థులకు మద్దతుగా బీహార్‌లోని పూర్ణియాలో మంగళవారం నాడు నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టిందని, ఆర్జేడీ అధికారంలో ఉన్నప్పుడు అవకతవకల పాలన సాగించిందని అన్నారు.



# కడియం కాస్కో.. ఇక కబడ్డీ కబడ్డే..

## మాజీ మంత్రి రాజయ్య

పేజీ 2లో

# ప్రభంజనంలా కాంగ్రెస్

- కరువు పాపం.. బీఆర్ఎస్ దే
- రాహుల్ ప్రధాని కావడం ఖాయం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పేజీ 5లో

ప్రభంజనంలా కాంగ్రెస్ గాలి వీస్తుందని, అధికారం ఇండియా కూటమిదేనని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి మిర్యాలగూడ ఎన్ఎస్పీ క్యాంపు రాజీవ్ స్టేడియంలో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.



# ఇది దగా డీఎస్సీ కాదా..?

## కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై నిప్పులు చెరిగిన కేటీఆర్

**ఆదిలాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగు లను మోసం చేసిందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో టెట్ ఫీజు రూ. 400 పెడితే.. ఇంత ఎక్కువ పెడుతారా..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే టెట్ ఫీజు వసూలు చేయకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తామ న్నారు. కానీ ఇవాళ టెట్ ఫీజు రూ. 1000 చేశారు. ఇంకా ఎంత పచ్చి మోసం చేసిందంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన 5 వేల డీఎస్సీ ఉద్యోగాలకు మరో 5 వేల ఉద్యోగాలు కలిపి రేవంత్ రెడ్డి నోటిఫికేషన్ ఇచ్చారు. అప్పుడేమో ఇది దగా డీఎస్సీ.. మెగా డీఎస్సీ కాదు అని రేవంత్ అన్నారు. 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే 5 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఎందుకు ఇస్తున్నావని ప్రశ్నించారు. ఇవాళ 5 వేలకు మరో 5 వేలు కలిపి పది వేలకు నోటిఫికేషన్ ఇచ్చారు. మరి ఇది దగా డీఎస్సీ కాదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ విషయాలన్నీ ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రచారం చేయాలన్నారు. గ్రూప్-1 కింద 500కు ఇంకో 60 కలిపి 560 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. కాంగ్రెస్ నాయ కుల మాటలేమో ఆకాశంలో.. చేతలేమో పాతాళంలో. తెలంగాణ ప్రజలను పచ్చి మోసం చేస్తున్నారు కాంగ్రెసోళ్లు అని కేటీఆర్ మండిపడ్డారు.

# కడియం కాస్కో.. ఇక కబడ్డీ కబడ్డే..

## మాజీ మంత్రి రాజయ్య

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ మంత్రి తాటికొండ రాజయ్య నిప్పులు చెరిగారు. వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'బిడ్డా కాస్కో.. ఇక మధ్య కబడ్డీ.. కబడ్డే.. తగ్గేదే లే అంటూ సవాల్ విసిరారు. దమ్ముంటేరా.. స్టేషన్ ఘనపూర్‌లో నువ్వు చేసిన అభివృద్ధి.. నేను చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని ప్రశ్నించారు. విదేశాల్లో కడియం శ్రీహరికి ఆస్తులున్నాయని.. ఆ అక్రమ ఆస్తులకు కావ్య, ఆమె భర్త నజీర్ బినామీలు అన్నారు. ఇక్కడ దోచుకున్న డబ్బులతో మలేషియా, సింగ్‌పూర్‌లో అక్రమాస్తులు కూడబెట్టార న్నారు. హవాలా రూపంలో డబ్బు విదేశాలకు తరలించారని ఆరోపించారు. తనకు లొంగనివాళ్లను ఎన్ కౌంటర్ చేయించిన దుర్మార్గుడు కడియం అంటూ మండిపడ్డారు. మంత్రిగా ఉన్నప్పుడు డీఈఓల బదిలీల్లో రూ.2కోట్లు, లింగంపల్లి ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ వద్ద రూ.6 కోట్లు వసూలు చేశారని మండిపడ్డారు. పేకాట ఆడుతూ దొరికితే పోలీస్ స్టేషన్‌లో కూర్చో బెట్టలేదా? సోషల్ వెల్ఫేర్ మంత్రిగా ఉండి అమాయక పిల్లల పొట్టకొట్టి కోట్లు దోచుకున్న చరిత్ర కడియం శ్రీహరిదని విమర్శించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ బీజేపీ త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టబోతుందన్నారు. తాము పడగొట్టాల్సిన అవసరం లేదన్నా రు. కడియం దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలన్నారు. నన్ను ఒడగొట్టుకున్న పాపానికి పాలకుర్తి ప్రజలు ఏడుస్తున్నారన్నారు. రాజకీయాల్లో కడియంని మించిన ద్రోహి లేదన్నారు. ఉద్యమ సమయంలో కూడా ఏడుసార్లు గెలిచిన చరిత్ర తదన్నారు. ఒక్కసారి ఓడిన నన్ను పట్టుకొని విమర్శలు చేస్తున్నాడన్నారు. నాలుగుసార్లు ఓడిపోయిన కడియం శ్రీహరి తన గురించి మాట్లాడడానికి సిగ్గులేదా? అంటూ విమర్శించారు. నవ్వు ఎక్కడ పుట్టినవ్ ? ఎక్కడ పెరిగినవ్..? జీవిత చరిత్ర మొత్తం త్వరలోనే బయటపెడతాన న్నారు. రాష్ట్ర ప్రభుత్వం నడిపే పరిస్థితి లేదని.. ఒక్క పథకం కూడా అమలు చేసే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను పీడిచ్చి దోచుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ మొత్తం దివాలా తీసిందన్నారు. అమెరికా లో ఏం బ్రోకర్ మాటలు మాట్లాడావన్నారు. రెండేళ్లలో ఆర్టీసీ దివా ళా తీయడం ఖాయమని.. తన అనుభవంతో చెబుతున్నానన్నారు.

# గడీలను బద్దలుకొట్టి.. ప్రజాపాలన తెచ్చుకున్నాం..

## బీఆర్ఎస్‌ను బొందపెడతాం

## కేసీఆర్, జగదీష్ రెడ్డిని జైలుకు పంపుతాం

## పార్లమెంట్ సన్నాహక సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**యాదాద్రి, అక్షిత ప్రతినిధి :**

అవినీతికి పాల్పడి వేల కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపడం ఖాయమని భువనగిరి లోక్‌సభ ఇంచార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో మాట్లాడారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పేరుతో జగదీష్ రెడ్డి 10వేల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాడని, త్వరలో జైలుకు పంపడం ఖాయమన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 11మంది ఎమ్మెల్యేలం గెలిచామని, చేతగాని వారు ఎవ్వరో ప్రజలకు తెలుసని, ఇష్టానుసారంగా మాట్లాడితే జగదీశ్ రెడ్డిని తిరగనియ్యనని హెచ్చరించారు.

# రెండుకోట్ల ఉద్యోగాల మాట ఏమయ్యింది

## మేనిఫెస్టోలతో మభ్య పెడుతున్న బిజెపి

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

:మ్యానిఫెస్టోలో చెప్పిందే చెబుతూ బీజేపీ ప్రజల్ని మభ్యపెడు తున్నదని, ఈ పదేళ్లలో బీజేపీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. ప్రశ్నించే వాళ్లను అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఆరోపించారు. కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీలను తెలంగాణలో బొందపెట్టాలన్నారు. 18 సంవత్సరాలు దాటినా మహిళకు 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంతవరకు ఆ హామీ గురించి మరిచిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి జిత్తులమారి నక్క.. జూబ్లీహిల్స్ సొసైటీలో బ్లాక్ మెయిల్ చేసి అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి అయినంక కూడా ఇంకా బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని విమర్శించారు. తన మీద చర్యలు తీసుకోకుండా ఉండేందుకు మోదీతో చీకటి ఒప్పందం చేసుకున్నాడు. అందుకే కాంగ్రెస్ పార్టీలో బలహీన అభ్యర్థులను పెట్టాడని చెప్పారు. కేసీఆర్, బీఆర్ఎస్ పేరు లేకుండా రేవంత్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేదని ఎద్దేవా చేశారు. లక్షల సిమ్ కార్డులు కొనుగోలు చేసి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని, సొంత పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. దానం నాగేందర్ జీవితాంతం పార్టీ పిరాయింపులేనని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్లు చిరుమల్ల రాకేష్, గెల్లు శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధర్మేందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీష్, యుగేంధర్ రెడ్డి పాల్గొన్నారు.

# భయపడను, మడం తిప్పేది లేదు: మోదీ

**పూర్ణియా,అక్షిత ప్రతినిధి :**

విపక్ష పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడు తున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న వారు ఒక విషయం తెలుసుకోవాలని, సీఏఏ అమలు విషయంలో తాను ఎంతమాత్రం భయపడేది లేదని, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని చెప్పారు. ఎన్డీయే అభ్యర్థులకు మద్దతుగా బీహార్‌లోని పూర్ణయాలో మంగళవారంనాడు నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాన మంత్రి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టిందని, ఆర్జేడీ అధికారంలో ఉన్నప్పుడు అవకతవకల పాలన సాగించిందని అన్నారు. విపక్షాలు ఓటు బ్యాంకు రాజకీ యాల కోసం చొరబాట్లను అనుమతిస్తున్నా యని ఆరోపించారు. "సీమాంచల్ చాలా సున్నితమైన ప్రాం తం. ఓట్ బ్యాంకు రాజకీయా లకు పాల్పడుతున్న వారు సీమా ంజల్ పూర్ణియా ప్రాంతంలో అక్రమ చొరబాట్లకు అనుమతిస్తూ భద్రతతో రాజీపడుతున్నారు. దేశ భద్రతను గందరగోళంలో పడేసే శక్తుల పట్ల మా ప్రభుత్వం ఒక కన్నేసి ఉంచుతుందని మీకు భరోసా ఇవ్వదలచుకున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సీఏఏను వ్యతిరేకిస్తున్న వారు ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో నేను ఎవరికీ బెదరను, తలవంచేది కూడా లేదు" అని మోదీ స్పష్టం చేశారు. సీమాంచల్, పూర్ణియా అబివృద్ధికి కట్టుబడి తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. దేశంలోని 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని, వారికోసం తమ ప్రభు త్వం రేయింబవళ్లు పనిచేస్తోందని తెలిపారు. సీమాంచల్ ఏరి యాలో వందే భారత్, నమో భారత్ రైళ్ల ద్వారా డవలప్‌మెంటీ కనెక్టివిటీ కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఒక ట్రయిలర్ మాత్రమేనని, ఇప్పుడు సీమాచంల్, బీహార్, యావద్దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా పరుగులు తీయిస్తామని భరోసా ఇచ్చారు.

## ఒకే దేశం.. ఒకే నాయకుడు..

## ప్రజలను అవమానించడమే!

కాగా, పూర్ణియాలో లోక్‌సభ ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. ఇంతకుముందు ఈ సీటులో గెలిచిన పప్పూ యాదవ్ ఇక్కడ ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగారు. ఇటీవలే ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఇక్కడ తమ అభ్యర్థిగా సంతోష్ కుమార్‌ను బీజేపీ నిలబె ట్టగా, బీమా భారతిని ఆర్జేడీ నిలబెట్టింది. 40 లోక్‌సభ స్థానాలున్న బీహార్‌లో మొత్తం 7 దశల్లోనూ పోలింగ్ జరుగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 40 సీట్లలో ఎన్డీయే 39 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 17 స్థానాల్లో, జేడీయూ 16 స్థానాల్లో గెలువగా, ఎల్‌జేపీ 6 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్‌కు ఒక సీటు దక్కింది.

# గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాచరణ

## రైతుబీమా తరహాలో

## 5 లక్షల సాయం

## గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక కార్యాలయం

## గల్ఫ్ కార్మిక సంఘాల నేతలకు సీఎం రేవంత్ హామీ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గల్ఫ్ ఏజెంట్లకు చట్టబద్ధత ఉండేలా చర్యలు తీసుకుంటామని.. తెలంగాణ గల్ఫ్, ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పెట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో మంగళవారం గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలను వారు సీఎం రేవంత్ దృష్టికి తెచ్చారు. రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలు గల్ఫ్ ఉపాధిపై ఆధారపడి ఉన్నాయని.. కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గల్ఫ్ ఎన్ఆర్ఐ కార్మిక సంఘాల నేతలు హాజరయ్యారు. 'గల్ఫ్ కార్మికుల సహాయార్థం ప్రజా భవన్ లో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తాం. సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తాం. ఉపాధి కోసం వెళ్లిన వారి వేతనాలు, బాగోగులు కూడా చూసుకోవాలి. ఓవర్సీస్ కార్మికుల కోసం



పిలిప్పీన్స్, కేరళలో మంచి విధానం అమల్లో ఉంది. కొన్ని దేశాలు, ఇతర రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేస్తున్నాం. పూర్తి స్థాయి అధ్యయనం తర్వాత సమగ్ర విధానం రూపొందిస్తాం. రైతు బీమా తరహాలోనే గల్ఫ్ కార్మికులకు బీమా అందిస్తాం. గల్ఫ్ కార్మికుల ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇస్తాం. జూన్, జులైలో పాలసీ డాక్యుమెంట్ విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

గల్ఫ్ దేశాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాలలోని చేస్తున్న తెలంగాణ ప్రవాసీయుల సంక్షేమానికి ఒక ప్రత్యేక వ్యవస్థను నెలకొల్పడానికి తమ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రవాసం అనేది విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని వ్యవహారమని పేర్కొన్నారు. ప్రవాసీ సంక్షేమానికి సంబంధించి విధివిధానాలను రూపొందించడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన తామే ప్రవాసీయులను అతిథులుగా పిలుస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఒక సీనియర్ ఐఏయస్ అధికారి ఆధ్వర్యంలో ప్రజాభవన్‌లో ప్రవాసీయులకు సహాయం చేసే వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. సెప్టెంబర్ 17 లోపు దీన్ని ఏర్పాటు చేస్తామని కూడా ముఖ్యమంత్రి అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు. విదేశాలలో మరణించిన వారికి అయిదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించే విధంగా ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించామని, అదే విధంగా న్యాయ సహాయం చేసే దిశగా కూడా ప్రణాళిక రూపొందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గమ్య దేశాలకు పత్యేకించి గల్ఫ్ దేశాలకు వెళ్ళక ముందు వారికి వారం రోజుల పాటు పునశ్చరణ తరగతుల ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. స్వదేశంలో స్థిరాస్తులను కొనుగోలు చేసి కొంత మంది ప్రవాసీయులు మోసపోతున్నట్లుగా తాము గమనించామని, దీన్ని అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణ జాతీయ స్రవంతిలో గల్ఫ్ ప్రవాసం కీలకమైన అంశమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. స్థానికంగా ఉపాధి లభించినా, లభించకున్నా మెరుగైన జీవన ప్రమాణాల కోసం గల్ఫ్ దేశాలకు ఉపాధి వలసలకు వెళ్తున్నారని అన్నారు. బొంబాయి, బొగ్గుబాయి, దుబాయి అంటూ తెలంగాణ ఉద్యమంలో నినదించిన ఉద్యమ సారథి పదేళ్ళుగా ఒక్కసారి కూడా ప్రవాసీయులపై కన్నెత్తి చూడకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశానికి ఎనలేని ప్రాధాన్యత ఏర్పడింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. '2018లో నేను ఓడిపోయాను కాబట్టే

2019లో ఎంపీ అయ్యాను. ఆ తర్వాత 2023లో తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యాను. అలాగే, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఎమ్మెల్యేగా ఓడిపోయారు కాబట్టి.. 2024లో కేంద్ర మంత్రి అవుతారని అన్నారు. ఇక, తాను ఎమ్మెల్యేగా ఓడిపోతే కొందరు బాధ పడ్డారని.. తన శత్రువులు సంతోష పడ్డారని పేర్కొన్నారు. గల్ఫ్ వలసలు ఎక్కువగా ఉన్న నిజామాబాద్ నుండి టి.జీవన్ రెడ్డిని లోక్‌సభకు పంపించవల్సిందిగా ముఖ్యమంత్రి ప్రవాసీయులకు విజ్ఞప్తి చేసారు. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రవాసీ ప్రముఖుడు, మాజీ ఎమ్మెల్యే ఈరబత్తిని అనిల్‌తో పాటు గల్ఫ్ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు సమస్యలను వివరించారు. సమావేశానికి మంద భీంరెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించగా కృష్ణ దోనికెని, వంశీ గౌడ్, గుండేళ్ళ నర్సింహా, గుగిళ్ళ రవి గౌడ్, గణేళిశ్, మీర్



పెర్కొన్నారు. ప్రధాన మంత్రి కార్యాలయంలో విదేశీ మంత్రిత్వ శాఖ వ్యవహారాలను ఎనిమిదేళ్ళ పాటు పరిశీలించిన శేషాద్రి అనే సీనియర్ అధికారి ప్రస్తుతం తన కార్యాలయంలో సేవలందిస్తున్నారని, ప్రవాసీ సంక్షేమ విధానానికి సంబంధించి ఆయన విధివిధానాలను రూపొందిస్తున్నారని కూడా ఆయన ఆయూబ్ అలీ ఖాన్, గడ్డం హరిక, కోటపాటి నర్సింహా నాయుడు, చింతలటన ప్రవీణ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఖతర్ నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఖర్జూరపు పళ్ళను ఖతర్‌లోని తెలంగాణ ప్రవాసీ సంఘం నాయకుడు ఖాజా నిజామొద్దీన్ అందజేశారు.

# రేవంత్ బిజెపిలో చేరడం ఖాయం

## పార్లమెంట్‌లో రెండు సీట్లు కూడా అనుమానమే

## ఈ ప్రభుత్వం ఏడాది ఉంటే మహా ఎక్కువ

## జనం తిరగబడడంతోనే సిఎంలో వణుకుడు మొదలు

## అన్ని జిల్లాల్లో రైతాంగం తిరగబడడం ఖాయం

## పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి

## జహీరాబాద్, మెదక్ సమావేశంలో కెసిఆర్ వ్యాఖ్యలు

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 2 సీట్ల కంటే ఎక్కువ రావని సర్వే రిపోర్టులు వస్తున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బీజేపీలో కలిసే అవకాశం ఉందని కేసీఆర్ అన్నారు. సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాల బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు అన్ని ఆలోచించి ఓటు వేయాలి. మన కండ్ల ముందే మనల్ని మోసం చేస్తుంటే.. మళ్లా వారికే సద్ది కడితే, ఓట్లు వేస్తే ఆగమవుతాం. సంగమేశ్వర, బసవేశ్వర పూర్తి కావాలన్నా, కరెంట్ మంచిగా రావాలన్నా ఈ ప్రభుత్వం మెడలు వంచాలి. కాంగ్రెస్ గెలిచిందని మాకు ఓర్వలేని తనం ఏం లేదు. వారు కూడా ఐదేండ్లు ఉండాలి. అప్పుడే నల్లదేందో తెల్లదేందో తెలుస్తది. కానీ ఈ సీఎం మాటలు చూస్తుంటే, సభల్లో ఆయన వణుకుడు చూస్తుంటే తెలంగాణ జనం తిరగబడ్డదని అర్థమవుతోంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 2 సీట్ల కంటే ఎక్కువ రావని సర్వే రిపోర్టులు వస్తున్నాయి. అంతటా అన్ని జిల్లాల్లో కూడా రైతాంగా తిరగబడుతుంది. అందుకే నారాయణపేట సభలో సీఎం భయం చూస్తుంటే ఈ గవర్నమెంట్ ఏడాది కూడా ఉండేటట్టు లేదని మనవి చేస్తున్నానని వ్యాఖ్యానించారు. ఎవడు ఎప్పుడు పోయి బీజేపీలో కలుస్తడో.. ముఖ్యమంత్రే జంప్ కొడుతడో.. ఏమైతదో తెలియని పరిస్థితి. సీఎం ఇక్కడ ఒకటి మాట్లాడుతున్నాడు. అక్కడ ఒకటి మాట్లాడుతున్నాడు. ఢిల్లీకి పోయి బీజేపీకి ఓటు వేయమని చెబుతుండు. ఏం జరుగుతంది. ఎవరు ఎవరికి బీ టీమ్. ఎవరెవరూ కలిసిపోయారు. ఒక్కసారి ఆలోచన చేయాలి. ఏమరుపాటుగా ఉంటే ఇబ్బంది జరుగుతంది. ఇంకా మోసపోతే దెబ్బతింటం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇకపోతే కాంగ్రెస్ నేతలు అంబేద్కర్‌ను అవమానించారని, నేను కట్టించానని అంబేద్కర్ విగ్రహం దగ్గరికి కాంగ్రెస్ నేతలు వెళ్లలేదని కేసీఆర్ అన్నారు. అంబేద్కర్ విగ్రహం పెట్టాక తొలి జయంతి ఇది అని, అంబేద్కర్‌ను అవమానించిన పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రేవంత్‌కు ఇంటెలిజెన్స్ రిపోర్ట్ కూడా వచ్చిందని, ఏడాది కూడా ఈ సర్కార్ ఉండేలా కనిపించట్లేదని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే కాంగ్రెస్ నేతల్లో కూడా భయం నెలకొందని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఈ సమావేశంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీలో చేరనున్న మందా

## నాగర్ కర్నూలు నుంచి పోటీకి రెడీ

**నాగర్‌కర్నూల్, అక్షిత ప్రతినిధి :**

నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథ్ బిఎస్పీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీని వీడనున్నారు. రేపు ఢిల్లీలో బీఎస్పీ అధినేత్రి మాయావతిని మందా జగన్నాథం కలవనున్నారు. బహుజన్ సమాజ్ పార్టీ నుంచి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. రేవంత్ రెడ్డి నియంతలా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు.

# నెల్లూరులో రోడ్డు ప్రమాదం: ఐదుగురు దుర్మరణం

**నెల్లూరు, అక్షిత ప్రతినిధి :**

నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కావలి గ్రామీణ మండలం గౌరవరం సమీపంలో ఆటో- కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆకస్మిక చేసిన వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము దుగ్గొండి ఆరోగ్య ఉపకేంద్రం తొగర్రాయి లలో పర్యవేక్షించి మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా ఎక్కువ వేడి గాలులు వీచడం వలన పెరుగుతున్నదని, వడదెబ్బ తలగకుండా ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ, ఎవరైనా సరే వడదెబ్బకు గురి అయినప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం, మూత్రము గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం ,పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితిలోకి వెళ్లి లక్షణాలు కనిపిస్తాయి.వడదెబ్బకు గురి అయిన వ్యక్తిని వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి చేర్చి ,శరీరాన్ని చల్లని నీటిలో తడిపిన గుడ్డతో తూవాళ్ళని సూచించారు.అదేవిధంగా ఎండ దెబ్బ తలిగిన వారికి ఉప్పుతో కలిపిన మజ్జిగ, చల్ల కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు ,ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించి సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించి ప్రథమ చికిత్స చేసిన తర్వాత దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపినారు.వడదెబ్బ తలగకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగరాదని, పిల్లలు ఆటలు ఆడరాదని, తప్పని పరిస్థితిలో బయటికి వెళ్ళవలసి వస్తే గొడుగు గాని, టోపీ గాని ,తెల్ల రోమాలు గాని తప్పక ధరించాలని కోరినారు.నీరు ఇతర ద్రవపదార్థాలను ఎక్కువ తీసుకోవాలని తెలిపినారు.మత్తు పానీయాలు తీసుకోరాదని ముఖ్యంగా పిల్లలు, వృద్దులు





అనారోగ్యంతో బాధపడేవారు వేసవి కాలంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు.ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రము, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామపంచాయతీలో, ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు.అవసరం ఉన్నవారు ఉపయోగించుకొని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలని ప్రజలను కోరినారు .అంతేకాకుండా వేసవికాలంలో వచ్చే చర్మవ్యాధులకు దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరినారు. వడదెబ్బ కొరకు జిల్లావ్యాప్తంగా రెస్పాండ్ టీములను 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో, రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ,118 ఆరోగ్య ఉప కేంద్రాలలో ,రెస్పాండ్ టీమ్లను ఏర్పాటు చేశామన్నారు. మండల్ లెవల్లో వైద్యాధికారి తో పాటు తహసిల్దార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పర్యవేక్షిస్తారని రెవెన్యూ డివిజన్లో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ సుధర్ సింగ్ ,డిప్యూటీ డీఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షించి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రజలలో అవగాహన కల్పిస్తారని తెలిపినారు. గర్భిణీ స్త్రీలకు అందించే సేవలు క్రమ పద్ధతిలో అందించి మాతా శిశు మరణాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని కోరినారు ప్రతి గర్భిణీ స్త్రీని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించేటట్లు చూడాలని సిబ్బందిని కోరినారు ఎవరైనా ప్రైవేట్ ఆస్పత్రుల వారు అనవసరమైన అబార్షన్ గాని సి సెక్షన్ ఆపరేషన్ గాని చేసినట్లయితే వారి పైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమయపాలన పాటించి సేవలందించాలని కోరినారు ఎవరైనా అతిక్రమిస్తే వారిపైన సిసిఏ రూల్స్ ప్రకారము చర్యలు తీసుకుంటామని తెలిపినారు ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కిరణ్ రాజ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్ల సరళి పరిశీలించిన అధికారులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

పార్లమెంట్ ఎన్నికలు -2024 లో భాగంగా 15 వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ఈ నెల 18 నుండి స్వీకరించనున్న నేపధ్యంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అబ్దుల్ బారి, డి ఆర్ ఓ శ్రీనివాస్ లతో కలసి బారికేడ్ల ఏర్పాటు, పోలీసు బందోబస్తు, మీడియా పాయింట్ తదితర ఏర్పాట్లపై వరంగల్ కలెక్టరేట్ ఆవరణ లో క్షేత్ర స్థాయి లో పరిశీలించిన రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.ఇతర అధికారులు.

# ప్రపంచంలో దేశాన్ని ప్రగతి పథకంలో నడిపించే నాయకుడు నరేంద్ర మోది.

## బిజెపి మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి...







**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళ వారు రోజు జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు లబ్ధి పొందిన వారిని కలిసి మరొకసారి కమలం పువ్వు గుర్తు మీద ఓటు వేయగలరని కోరారు... అలాగే గ్రామాలలో గడపగడపకు బిజెపి ప్రచారం నిర్వహించారు. 10 ఏళ్ల మోడీ పరిపాలనలో అభివృద్ధి పనులను ఇంటింటా ప్రజలకు వివరించారు. మూడవసారి మోడీ ప్రధానమంత్రిగా కావాలని భారతదేశాన్ని అభివృద్ధి వైపు గెలిపించాలని ప్రజలను కోరారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మండల బిజెపి నాయకులు కార్యకర్తలు బిజెపి చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ గ్రామాలలో ప్రచారం కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి నవీన్ గౌడ్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గుండు శీను, మండల సీనియర్ నాయకులు సీతారాములు, భుత్ అధ్యక్షులు నర్స య్య, ఐలయ్య, అంబాల ఆగయ్య, పాల్గొన్నారు.

# నంగునూరు మండల ఇన్చార్జి ఎపిఓ గా ప్రభాకర్ రావు..

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**



నంగునూరు మండలం ఏపీవో ఉన్న ఏ కిషన్ ను టిఆర్ఎస్ మీటింగ్లో పాల్గొన్నందుకు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే మండలంలోని పలు గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు ఇబ్బంది కలవడంతో ప్రస్తుతం ఇంచార్జ్ ఏపీవో గా నంగునూరు మండల ప్రస్తుత సూపర్డెంట్ ప్రభాకర్ రావు కు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ఉపాధి హామీ సిబ్బందికి ఇబ్బందులు లేకుండా ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తక్షణమే పరిష్కార చర్యలు చేపడతానన్నారు.

# భారతదేశ అభివృద్ధి చెందాలి అంటే మోడీ సర్కారు రావాల్సిందే..జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దులచి రెడ్డి





**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్ ఎన్నికల దృశ్య బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కార్యాలయంలో నిర్వహించిన బూత్ ఇంఛార్జి ల మరియు బూత్ అధ్యక్షుల సమావేశ కార్యక్రమానికి హాజరైన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిషోర్ రెడ్డి మరియు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు పాల్గొనడం జరిగినది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో మరొకసారి మోడీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని భారతదేశం అబి.వృద్ధి చెందాలన్నా మరియు సుభిక్షంగా ఉండాలన్న మోడీ సర్కార్ రావాలని దానికోసం మనందరం భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# జిల్లాలో సాధారణ డెలివరీల శాతాన్ని పెంచాలి...

**లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకం....**

**భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు...**

**పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్, 1994పై ఓరియెంటేషన్ సదస్సు...**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకం అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, డీసీపీ సీతారాంలతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్, 1994పై ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, అసోసియేషన్ అధ్యక్షులు, పీఓలు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, సూపరింటెండెంట్ లకు ఓరియెంటేషన్ సదస్సు, సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్, 1994ను సరిగ్గా అమలు చేయాలన్నారు. అలాగే లింగ నిష్పత్తి శాతాన్ని పెంచాలన్నారు. జిల్లా స్థాయిలో మల్టీ మెంబర్ కమిటీని ఏర్పాటు చేశామన్నారు. పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ ప్రకారం భ్రూణ హత్యలు చట్టరీత్యా నేరమని అన్నారు. ఈ చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి (3) సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10,000 జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ చర్యల పట్ల ప్రోత్సహించిన వారికి, సహకరించిన వారికి (3) ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 50,000 జరిమానా విధించడం జరుగుతుందని వివరించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజలకు లింగ నిష్పత్తిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో, స్కానింగ్ సెంటర్లలో ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసి ఈ చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా రిజిస్ట్రేషన్ అండ్ రెగులేషన్ యాక్ట్ 2010 ప్రకారం, జిల్లాలోని అన్ని క్లినిక్ లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ప్రత్యేక టీంలను నియమించాలని, పీవోలు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు ప్రతి ఆసుపత్రిని సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి ఆసుపత్రిలో రిజిస్టర్ లను సరైన విధంగా నిర్వహించాలని, ఫైల్ లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేని క్లినిక్ లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఆసుపత్రిలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రతి ఆసుపత్రిలో ఈ యాక్ట్ ప్రకారం మార్గదర్శకాలను అనుసరించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి ఎన్ఓసీని కచ్చితంగా తీసుకోవాలని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉండాలని అన్నారు. అలాగే మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలో సాధారణ డెలివరీల శాతాన్ని పెంచాలన్నారు. అలాగే ప్రజలకు సాధారణ డెలివరీల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అన్ని పీహెచ్సీలు, సీహెచ్సీలలో సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రసూతి మరణాలు, పిల్లల మరణాలు ఎక్కడ కూడా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాంటి సంఘటనలు ఎదురైతే సంబంధిత ఆసుపత్రిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రుల్లో లేబర్ రూంలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో రక్త నిల్వలు సరిపడా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అలాగే ప్రత్యేక రక్త దానం శిబిరాలను, డ్రైవ్ లను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్, 1994పై, రిజిస్ట్రేషన్ అండ్ రెగులేషన్ యాక్ట్ 2010పై పీవోలు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, తదితరులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.అనంతరం జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారు, భ్రూణ హత్యలు చేసే వారి గురించి ఫిర్యాదు చేయడానికి 104, 1098 టోల్ ఫ్రీ నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు. అలాగే లింగ ఎంపిక నిషేధ చట్టంపై అవగాహన కల్పించేందుకు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, డీసీహెచ్ఎస్ సుగుణాకర్ రాజు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, పీఓలు, మెడికల్ అధికారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, అసోసియేషన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన పైపులైను మరియు రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని వినతి పత్రం అందజేసిన అయ్యప్ప కాలనీ అసోసియేషన్ సభ్యులు

## త్వరలో మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**



మంగళవారం నాగోల్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీ సమస్యల మీద ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మా ట్లాడుతూ అయ్యప్ప కాలనీలో గల బాక్స్ డ్రైన్స్ నిర్మాణం కారణంగా కాలనీలో ఉన్న అన్ని పైప్ లైన్స్ మొత్తం. డ్యామేజ్ కావడం జరిగింది అని తెలిపారు.అలాగే మ్యాన్ హోల్స్ నందు మట్టి మొత్తం నిండిపోయి మ్యాన్ హోల్స్ మొత్తం ఓవర్ ఫ్లో కావడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే 20 సంవత్సరాల క్రితం 6 ఇంచుల పైప్ లైన్స్ వేయడం జరిగింది అని తెలిపారు. .అట్టి పైప్ లైన్స్ అన్ని డ్యామేజ్ కావడం జరిగింది అని తెలిపారు. అలాగే ఔట్ ఫ్లో లేని కారణంగా చాలా ఇబ్బందిగా ఉన్నది అని ఎగువ నుంచి దాదాపు 600 కాలనీల నుంచి డ్రైనేజీ నీరు, వర్షపునీరు ఇక్కడ వచ్చి ఆగడం జరుగుతుంది అని తెలిపారు. కావున నూతన పైప్ లైన్స్ మరియు రోడ్ల నిర్మా ణ పనులు చేయాలని కోరారు. .దానికి స్పందించిన సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్ప టికే చాలమార్లు అధికారులచే. మాట్లాడడం జరిగింది అని తెలిపారు. ప్రస్తుతం ఎన్ని కల కోడ్ దృష్ట అధికారులు ఎన్నికల హడావుడిలో ఉండడం జరిగింది అని తెలిపా రు .ఎన్నికల అనంతరం తప్పకుండా మీ యొక్క కాలనీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీవాసులు నర్సింహాచారి, రవికాంత్ శర్మ,సుదర్శన్ ,గోపాల్ మరియు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# దళిత వికాస సమితి కిన్నెర సిద్ధార్థ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

**జవహర్ నగర్ కాప్రా అక్షిత ప్రతినిధి**

మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారికి పార్లమెంట్ పరిధిలోని దళితులంతా మద్దత్తు పలికి అధ్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ దళిత వికాస సమితి రూపొందించిన కరపత్రాన్ని దళిత వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు కిన్నెర సిద్ధార్థ గారు జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో ని గబ్బిలాల పేటలో విడుదల చేశారు ఈ సందర్భంగా కాలనీ లోని దళితుల నిద్దేశించి ఆయన మాట్లాడుతూ దళితులు నేడు అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించారంటే దానికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే కారణం దళితులకు విద్యా ఉద్యోగ రంగాల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్, దళితుల రక్షణకు %ంష ర్% అట్రాసిటీ చట్టం, తెచ్చిన ఘనత కాంగ్రెస్ దే అలాగే దళితులను ముఖ్యమంత్రులు గా, కేంద్ర మంత్రులను చేసిన ఘనత కాంగ్రెస్ దే కావున దళితులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన కాంగ్రెస్ ను గెలిపించాలని దళితులను కోరారు.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

# తలకిందుల వాదనలు



ఉదారవాద బూర్జువా ప్రజాస్వామ్యం నుంచి ఫాసిస్టు నియంతృత్వ పాలనగా జర్మనీలో ప్రభుత్వ స్వభావం మారడంలో 1933లో జర్మన్ పార్లమెంట్ (రీచ్‌స్టాగ్) భవనానికి జరిగిన అగ్నిప్రమాదం ఒక కీలక ఘట్టం. నాజీలే ఆ అగ్ని ప్రమాదానికి కారకులు అని అనుమానించడానికి బలమైన ఆధారాలున్నాయి. కాని ఆ ప్రమాదానికి కమ్యూనిస్టులే కారకులంటూ తప్పుడు అభియోగాలు మోపి ఆ సాకుతో పెద్ద ఎత్తున భయోత్పాతాన్ని సృష్టించారు. అనేకుల్ని నిర్బంధించారు. వారిలో 81 మంది కమ్యూనిస్టు పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు కూడా ఉన్నారు. దాంతో అంతవరకూ పార్లమెంటులో పూర్తి మెజారిటీ లేని నాజీలకు మంచి అవకాశం లభించింది. వాళ్ళు జర్మనీని ఒక ఫాసిస్టు రాజ్యంగా మార్చివేశారు. రీచ్‌స్టాగ్ అగ్నిప్రమాదంలో నేరారోపణను ఎదుర్కొన్నవారిలో జార్జి డిమిట్రోవ్ కూడా ఉన్నారు. ఆయన బల్గేరియాకు చెందిన విప్లవకారుడు. ఆ సమయంలో జర్మనీలో ఉన్నారు. విచారణ జరిగే సమయంలో డిమిట్రోవ్ తన కేసును తానే వాదించుకున్నారు. హిట్లర్ కుడి భుజంగా వ్యవహరిస్తున్న హెర్మన్ గోరింగ్ అప్పటి జర్మన్ విమానయాన శాఖ మంత్రిగా ఉన్నాడు. అతడిని విచారించడానికి డిమిట్రోవ్ కోర్టును అనుమతి కోరాడు. ఆ కేసును విచారిస్తున్న న్యాయమూర్తి హిట్లర్ ప్రభుత్వం ఎంపిక చేసినవాడే. ఐనప్పటికీ కోర్టు గోరింగ్‌ను విచారించడానికి డిమిట్రోవ్‌కు అనుమతినిచ్చింది. ఆ విచారణలో డిమిట్రోవ్ హెర్మన్ గోరింగ్‌తో తలపడిన తీరు ఇప్పుడు జగత్ప్రసిద్ధం. తీవ్రంగా తనపై ఎదురుదాడి చేస్తూ పరుష పదజాలంతో, బెదిరింపులతో గోరింగ్ వ్యవహరించినదానికి పూర్తి భిన్నంగా డిమిట్రోవ్ ఆ దాడిని చాలా ప్రశాంతంగా, సంయమనంతో ఎదుర్కొన్నారు. చివరికి నాజీల కనుసన్నలలో నడిచే ఆ కోర్టు సైతం డిమిట్రోవ్‌ను ఆ కేసులో నిర్దోషిగా పరిగణిస్తూ విడుదల చేయవలసి వచ్చింది. ఆ తర్వాత డిమిట్రోవ్ కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ అధ్యక్షుడిగా ఎన్నికైనాడు. 1935లో కొమింటర్న్ ఏడవ అంతర్జాతీయ మహాసభలో ఫాసిజాన్ని ఎదిరించడానికి ఐక్యవేదికను నిర్మించే వ్యూహాన్ని ప్రతిపాదించాడు. ఈ ఏడాది ఏప్రిల్ 5న సుప్రీంకోర్టు ప్రొఫెసర్ షోమా సేన్‌కు బెయిల్ మంజూరు చేసింది. అప్పటికే ఆమె బీమా-కొరెగావ్ కేసులో అరెస్టయి నిర్బంధంలో 6 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. ఆమెకు ఎటువంటి ఉగ్రవాద చర్యలతోగాని, ఏ ఉగ్రవాద సంస్థలతోగాని సంబంధాలు ఉన్నట్టు ఏ ప్రాథమిక ఆధారాలూ కనిపించడం లేదని బెయిల్ మంజూరు చేసిన న్యాయమూర్తి స్పష్టంగా పేర్కొన్నారు. ఐనప్పటికీ ఆమె 6 సంవత్సరాలపాటు జైలులో మగ్గవలసి వచ్చింది. ఇక్కడ రెండు మౌలికమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మొదటిది: ఎటువంటి విచారణా లేకుండా ఇంత దీర్ఘకాలం పాటు ఆమెను జైలుపాలుచేసి బాధించినందుకు ఈ ప్రభుత్వం బాధ్యత వహించవలసిన పని లేదా? అందుకు శిక్ష ఏమిటి? ఎటువంటి ఆధారాలూ లేవని సుప్రీం కోర్టే స్వయంగా పేర్కొన్నప్పుడు ప్రొఫెసర్ షోమా సేన్ నిష్కారణంగా అనుభవించిన నిర్బంధానికి బాధ్యులు ఎవరు? రెండవది: రాజ్యాంగంలో పొందుపరిచిన పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత ఉన్న వివిధ దొంతరలలోని న్యాయస్థానాలు ఈ ఆరేళ్ళపాటూ ఆమె జైల్లో మగ్గుతూంటే ఏం చేస్తున్నట్టు?" ఆరోపణలను ఎదుర్కొంటున్న వ్యక్తికి బెయిల్ పొందడం అనేది ఒక హక్కు కాదు" అంటూ బెయిల్ పిటిషన్‌పై విచారణ జరుగుతున్నప్పుడు ఎన్‌ఐఎ (జాతీయ నేర పరిశోధనా సంస్థ) వాదించింది. ఈ వాదనను సుప్రీం కోర్టు తన తీర్పులో తిరస్కరించింది. ఇది రాజ్యాంగంలోని 21వ అధికరణాన్ని భంగపరుస్తుందని తీర్పు చెప్పింది. ఐనప్పటికీ ఎన్‌ఐఎ ఆ దారుణమైన వాదనకే కట్టుబడి కొనసాగించింది. ఉగ్రవాద కార్యకలాపాలతోగాని, ఉగ్రవాద సంస్థలతోగాని సంబంధాలున్నట్టు ఎటువంటి ప్రాథమిక ఆధారాలూ లేకపోయినప్పటికీ, బెయిల్ పొందే హక్కు లేదని వాదించడం అంటే ఏమిటి? కేంద్ర ప్రభుత్వం కోరుకుంటే ఎవరినైనా, ఎంత కాలమైనా జైలులో నిర్బంధించవచ్చుననేగా? ఎన్‌ఐఎ కేంద్ర ప్రభుత్వ అధీనంలో నడుస్తుంది. ఆ సంస్థను అడ్డం పెట్టుకుని "బెయిల్ పొందే హక్కు లేదని" వాదిస్తూ, నిందితులుగా నిర్ధారించే ఏ ఆధారాలూ లేకుండానే ఎంత కాలమైనా నిర్బంధానికి గురి చేయవచ్చా? సాధారణ న్యాయ సూత్రాలు "ఒక వ్యక్తి నేరస్తుడిగా రుజువు కానంతవరకూ ఆ వ్యక్తిని నిర్దోషిగానే పరిగణించాలి" అని నిర్దేశిస్తున్నాయి. కాని ఇప్పుడు మోడీ ప్రభుత్వం అమలు చేయబూనుకున్న న్యాయ సూత్రం దీనికి పూర్తి విరుద్ధంగా ఉంది. "ఒక వ్యక్తి నిర్దోషి అని నిర్ధారణకు వచ్చేవరకూ, విచారణ కాలమంతా, అసలు ఏ విచారణా చేపట్టకపోయినా కూడా, ఆ వ్యక్తిని దోషిగానే పరిగణించాలి" అన్న తలకిందుల న్యాయాన్ని అమలు చేయబూనుకుంటున్నారు. షోమా సేన్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం చాలా ముదావహం. బెయిల్ రావడమే కాదు, సుప్రీంకోర్టు ప్రభుత్వం ముందుకు తెచ్చిన వికృత న్యాయసూత్రాన్ని కూడా తిరస్కరించింది. ఐతే, ఇదే చివరిమాటగా పరిగణించవచ్చా? ఇలా సందేహించడానికి వెనుక రెండు కారణాలున్నాయి: మొదటిది: ఈ తీర్పు దేశంలోని అత్యున్నత స్థాయి న్యాయస్థానంలో మాత్రమే లభించింది. దిగువ స్థాయి కోర్టుల్లో స్పందన ఇదే తీరుగా ఇంతవరకూ కానరావడం లేదు. ప్రభుత్వ అధికారం దుర్వినియోగం ఫలితంగా దెబ్బ తింటున్న వ్యక్తుల హక్కులను పరిరక్షించాలనే స్పృహ అన్ని స్థాయిలలోని న్యాయస్థానాలలోనూ నెలకొనాల్సి వుంది. రెండవది: ఈ కేసులో విచారణ ముగిసే సమయంలో బెయిల్ మంజూరు చేయడానికి తమకెలాంటి అభ్యంతరమూ లేదంటూ ఎన్‌ఐఎ తన వాదనను ఉపసంహరించుకుంది. షోమా సేన్‌ను ప్రశ్నించడానికి ఇంకేమీ లేదని కోర్టుకు తెలిపింది. ఇది ఎంత అర్థం, పర్థం లేని వాదన! గత ఆరేళ్ళుగా ఆమెను ఎన్‌ఐఎ విచారిస్తూనే వున్నట్టు, విచారణకు ఆరేళ్ళ సుదీర్ఘ సమయం అవసరమైనట్టు, ఇప్పుడు ఇక ఆ అవసరం లేనట్టు ఎన్‌ఐఎ వాదనలు ఉన్నాయి. మరి ఎందుకు ఎన్‌ఐఎ ఆ విధంగా వ్యవహరించింది?

## టెస్లాలో 14వేల మందికి ఉద్వాసన




న్యూయార్క్ :

ఎలన్ మస్క్‌కు చెందిన విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా వేలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఆ కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగుల్లో 10 శాతం మందిని తొలగించాలని నిర్ణయించింది. దీంతో దాదాపు 14వేల మందిపై వేటు పడనుందని సమాచారం. తొలగింపుల అంశంపై ఎలన్ మస్క్ ఉద్యోగులకు మెయిల్ చేశారని తెలుస్తోంది. గతేడాది డిసెంబర్ నాటికి టెస్లాలో 1.40 లక్షల మంది పని చేస్తున్నారు. కొన్ని రోల్స్‌లో డూప్లికేషన్ కారణంగా ఈ తొలగింపులు చేపడుతున్నట్లు మస్క్ తన లేఖలో పేర్కొన్నారు.

## బిఒఐతో ఐఎంజిసి భాగస్వామ్యం

హైదరాబాద్ :

ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఒబిఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తనఖా హామీ ఆధారిత



గృహ రుణాలు అందించే ఇండియా మార్ట్‌గేజ్ గ్యారెంటీ కార్పొరేషన్ (ఐఎంజిసి) తెలిపింది. దీంతో సరసమైన గృహాల విభాగంలో జీతం, స్వయం ఉపాధి పొందుతున్న వారికి రుణ మద్దతుపై దృష్టి సారిస్తున్నట్లు పేర్కొంది. దేశంలోని 5,100 శాఖలు కలిగిన బిఒఐ విస్తృత శ్రేణీ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకోనున్నట్లు పేర్కొంది. రుణగ్రహీతలకు మరింత అనుకూలమైన రుణ నిబంధనలను అందించడానికి వీలు కల్పిస్తున్నామని ఐఎంజిసి ఎండి, సిఇఒ మహేష్ మిశ్రా పేర్కొన్నారు. రాబోయే నెలల్లో ఈ భాగస్వామ్యం మరింత బలపడనుందన్నారు.

# కుప్పకూలిన దలాల్ స్ట్రీట్

### రూ.5 లక్షల కోట్ల సంపద ఆవిరి

### సెన్సెక్స్ 845 పాయింట్ల పతనం

### ఇరాన్- ఇజ్రాయిల్ ఆందోళన ఎఫెక్ట్


### అదానీ షేర్లపైన ఒత్తిడి

ముంబయి :

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఆందోళనలు మదుపర్లను కలవరపెడుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ యుద్ధానికి తెగబడొచ్చనే అంచనాలు సోమవారం దలాల్ స్ట్రీట్‌ను కుప్పకూలేలా చేశాయి. అమ్మకాల ఒత్తిడితో బిఎస్ఇ సెన్సెక్స్ 845 పాయింట్లు పతనం కాగా.. నిఫ్టీ 22,300 దిగువకు పడిపోయింది. ఒక్క పూటలోనే మదుపర్ల సంపద దాదాపు రూ.5 లక్షల కోట్లు ఆవిరయ్యి ంది. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల పవనాలు భారత మార్కెట్లపై మరింత ఒత్తిడిని పెంచాయి. సూచీలు రోజంతా నష్టాల్లోనే ట్రేడింగ్ అయ్యాయి. ఏ దశలోనూ కోలుకోలేదు. ఓ దశలో సెన్సెక్స్ 900 పాయింట్లు పైగా పతనమయ్యింది. తుదకు 845.12 పాయింట్ల నష్టంతో 73,399.78కు జారింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 246.90 పాయింట్లు కోల్పోయి 73,399 వద్ద ముగిసింది. బిఎస్ఇ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.4.94 లక్షల కోట్లు పతనమై రూ.394.73 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. రెండు సెషన్లలో దాదాపు రూ.7.5లక్షల కోట్ల సంపద హరించుకుపోయింది. సెన్సెక్స్-30లో 27 సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 1.5 శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, విప్రో, బజాజ్ ఫైనాన్స్, ఐసిసిఐ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, లార్సెన్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. ఒఎన్‌జిసి, హిందాల్కో, మారుతి సుజూకీ, నెస్లే, బ్రిటానియా లాభాల్లో ముగిశాయి. చమురు, గ్యాస్, లోహ మినహా. మిగతా రంగాల సూచీలన్నీ నష్టాలు చవి చూశాయి.

## అదానీ షేర్లకు యుద్ధం సెగ..

భారత కార్పొరేట్ దిగ్గజం అదానీకి యుద్ధం సెగ భారీగా తగులుతోంది. ఇజ్రాయిల్‌లో గౌతమ్ అదానీకి వ్యాపారాలు ఉండటమే ఇందుకు కారణం. 2022లో అదానీ పోర్ట్స్ జాయింట్ వెంచర్‌లో ఇజ్రాయిల్‌లోని హైఫా పోర్ట్‌ను దక్కించుకుంది. ఈ కాంట్రాక్ట్ విలువ రూ.12వేల కోట్ల పైనే. ఈ వెంచర్‌లో అదానీ పోర్ట్‌కు 70 శాతం వాటా ఉంది. హమాస్‌తో యుద్ధం తర్వాత ఇప్పుడు ఇజ్రాయిల్‌లో మళ్లీ యుద్ధ వాతావరణం నెలకొనడంతో అదానీ షేర్లపై ఒత్తిడి కనిపించింది. ఈ నేపథ్యంలోనే మార్కెట్ ప్రారంభమైన వెంటనే అదానీ షేర్లు 2 శాతం మేర క్షీణించాయి. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ సూచీ 2.06 శాతం పతనమై రూ.1,316.50కు పడిపోయింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ 1.87 శాతం కోల్పోయి రూ.3,149.95 వద్ద ముగిసింది.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

బిజినెస్..

## టొయాటా నుంచి ఇన్నోవా హైక్రాస్ జిఎక్స్(ఒ)




బెంగళూరు :

టొయాటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) ఎట్టకేలకు పెట్రోల్ వర్షన్‌లో తన టొయాటా ఇన్నోవా హైక్రాస్ జిఎక్స్(ఒ)ను విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూం ప్రారంభ ధరను రూ.20.99 లక్షలుగా నిర్ణయించింది. దీన్ని 7, 8 సీటర్లలో అందిస్తుంది. 2.0 లీటర్, 4 సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగిన ఈ మోడల్‌కు అనేక కొత్త ఫీచర్లను జోడించినట్లు ఆ సంస్థ పేర్కొంది.

## డబ్ల్యుపిఒ గ్లోబల్ అంబాసిడర్‌గా చక్రవర్తి ఎవిపిఎస్

హైదరాబాద్ :



వరల్డ్ ప్యాకేజింగ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుపిఒ) గ్లోబల్ అంబాసిడర్‌గా నగరానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్యాకేజింగ్ అండ్ ఫార్మా రంగ దిగ్గజం చక్రవర్తి ఎవిపిఎస్ మరోమారు నియామకం అయ్యారు. ఈ విషయాన్ని డబ్ల్యుపిఒ తొలి మహిళా ప్రెసిడెంట్ బ్రెజిల్‌కు చెందిన లూసియానా పెల్లెగ్రినో ప్రకటించారు. చక్రవర్తి ఎన్నో ఏళ్లుగా ప్యాకేజింగ్ అండ్ ఫార్మా రంగాల్లో విశేష సేవలను అందిస్తున్నారు. ఆయన ప్రస్తుతం ఇండో డచ్ జాయింట్ వెంచర్ అయిన ఎకోబ్లిస్ ఇండియాకు ఎండి, సిఇఒగా ఉన్నారు.

# తొలిదశ పోలింగ్‌కు ఇసి కసరత్తు

## 19న పలు రాష్ట్రాల్లో 102 స్థానాలకు పోలింగ్

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

తొలిదశ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఏడు దశల్లో పోలింగ్ జరగనుంది. ఏప్రిల్ 19వ తేదీ తొలి దశ పోలింగ్ జరగనుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తుంది. ఈ దశలో మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించేందుకు సీఈసీ సర్వం సిద్దం చేస్తుంది. తొలిదశలో ముఖ్యంగా పెద్ద రాష్ట్రాలు...ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరాఖండ్, అసోంల్లో పోలింగ్ జరగనుంది. అలాగే కేంద్రపాలిత ప్రాంతాలు పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్‌ల్లో సైతం ఈ దశలోనే పోలింగ్ జరగనుంది. ఇక తమిళనాడులోని మొత్తం 39 లోక్‌సభ స్థానాలకు ఈ దశలోనే ఎన్నికలు జరుగబోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉంటే.. వాటిలో 8 స్థానాలు.. షహరాన్‌పూర్, కైరానా, ముజఫర్‌నగర్, బిజనూర్, నగినా, మొరాదాబాద్, రామ్‌పూర్, పిల్‌బిత్ స్థానాలకు ఈ దశలోనే పోలింగ్ జరగనుంది. అలాగే పశ్చిమబెంగాల్‌లో మొత్తం 42 స్థానాలు ఉన్నాయి. వాటిలో ఈ దశలో 3.. కుచ్ బిహార్, జల్పాయిగురి, అలీపుర్‌దౌర్స్ లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగు తుండగా.. మహారాష్ట్రలో మొత్తం 48 స్థానాల్లోని 5 స్థానాలు.. రామ్‌టెక్, నాగ్‌పూర్, బందారా గోండియా, గడ్చిరౌలి, చిమూర్, చంద్రాపూర్ లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇక ఈశాన్య రాష్ట్రాలు అరుణాచల్‌ప్రదేశ్‌లో 2, మణిపూర్‌లో 2, మేఘాలయాలో 2, మిజోరాంలో 1, నాగాలాండ్‌లో 1, సిక్కిం, త్రిపురలలో ఒక్కో లోక్‌సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనుంది. ఉత్తరాఖండ్‌లో 5 లోక్‌సభ స్థానాలకు ఈ దశలోనే పోలింగ్ జరుగుతోంది. ఛత్తీస్‌గఢ్, జమ్ము, కశ్మీర్‌లో ఒక్కో లోక్‌సభ స్థానానికి ఈ దశలో ఎన్నికలు జరగనున్నాయి. దేశంలో మొత్తం 534 లోక్‌సభ స్థానాలు ఉంటే.. వాటికి ఏడు దశల్లో పోలింగ్ జరుగుతోంది. తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19 తేదీతో మొదలై.. ఏడో దశ లేదా చివరిదశ పోలింగ్ జూన్ 1వ తేదీతో ముగియనుంది. దీంతో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ పూర్తవుతోంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. దీంతో కేంద్రంలో ఏ పార్టీకి ఓటరు పట్టం కడతాడనేది ఆ రోజు సుస్పష్టం కానుంది.

# విపక్ష పార్టీలవి ఓటు బ్యాంకు రాజకీయాలు

## పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకించడం అందుకే

## పేదల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం

**పాట్నా, అక్షిత ప్రతినిధి :**

విపక్ష పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న వారు ఒక విషయం తెలుసుకోవాలని, సీఏఏ అమలు విషయంలో తాను ఎంతమాత్రం భయపడేది లేదని, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని చెప్పారు. ఎన్డీయే అభ్యర్థులకు మద్దతుగా బీహార్‌లోని పూర్ణియాలో మంగళవారం నాడు నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టిందని, ఆర్జేడీ అధికారంలో ఉన్నప్పుడు అవకతవకల పాలన సాగించిందని అన్నారు. విపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాట్లను అనుమతిస్తున్నాయని ఆరోపించారు. సీమాంచల్ చాలా సున్నితమైన ప్రాంతం. ఓట్ బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న వారు సీమాంజల్ పూర్ణియా ప్రాంతంలో అక్రమ చొరబాట్లకు అనుమతిస్తూ భద్రతతో రాజీపడుతున్నారు. దేశ భద్రతను గందరగోళంలో పడేసే శక్తుల పట్ల మా ప్రభుత్వం ఒక కన్నేసి ఉంచుతుందని మీకు భరోసా ఇవ్వదలచుకున్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సీఏఏను వ్యతిరేకిస్తున్న వారు ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో నేను ఎవరికీ బెదరను, తలవంచేది కూడా లేదని మోదీ స్పష్టం చేశారు. సీమాంచల్, పూర్ణియా అబివృద్ధికి కట్టుబడి తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. దేశంలోని 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని, వారికోసం తమ ప్రభుత్వం రేయింబవళ్లు పనిచేస్తోందని తెలిపారు. సీమాంచల్ ఏరియాలో వందే భారత్, నమో భారత్ రైళ్ల ద్వారా డపలప్‌మెంటీ కనెక్టివిటీ కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఒక ట్రయిలర్ మాత్రమేనని, ఇప్పుడు సీమాచంల్, బీహార్, యావద్దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా పరుగులు తీయిస్తామని భరోసా ఇచ్చారు. కాగా, పూర్ణియాలో లోక్‌సభ ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. ఇంతకుముందు ఈ సీటులో గెలిచిన పప్పూ యాదవ్ ఇక్కడ ఇండిపెండెంట్‌గా బరిలోకి దిగారు. ఇటీవలే ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఇక్కడ తమ అభ్యర్థిగా సంతోష్ కుమార్‌ను బీజేపీ నిలబెట్టగా, బీమా భారతిని ఆర్జేడీ నిలబెట్టింది. 40 లోక్‌సభ స్థానాలున్న బీహార్‌లో మొత్తం 7 దశల్లోనూ పోలింగ్ జరగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 40 సీట్లలో ఎన్డీయే 39 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 17 స్థానాల్లో, జేడీయూ 16 స్థానాల్లో గెలువగా, ఎల్‌జేపీ 6 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్‌కు ఒక సీటు దక్కింది.

# శ్రీశైలం దారిలో వన్యప్రాణుల రక్షణ చర్యలు

## వాహనాల రాకపోకలపై నిషేధంతో సత్ఫలితాలు

శ్రీశైలం, నల్లమల అటవీ ప్రాంతమైన హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిపై రాత్రివేళ ప్రయాణలను నిషేధించిన తరవాత సత్ఫలితాలు ఇస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వాహనాల వేగం నిరోధించాలని అన్నారు. ఇక్కడ వాహనాల వేగం కారణంగా అటవీ జంతువులు వాటి కింద పడి చనిపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. దీంతోపాటు రాత్రివేళ ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. అటవీ ప్రాంతంలో జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న వాహనాల వల్ల పలు వన్యప్రాణులు మరణించిన నేపథ్యంలో కొత్తగా వాహనాల వేగనియంత్రణకు చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇటీవల స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, వైద్యులు, ఇంజనీర్లతో జరిపిన వన్యప్రాణుల సర్వేలో వెల్లడైన వాస్తవాలతో ఇకనుంచి వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీంతోపాటు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నల్లమల అటవీ ప్రాంతం గుండా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిషేధించాలని నిర్ణయించారు. అభయారణ్యంలో రోడ్డు ప్రమాదాల బారినుంచి వన్యప్రాణుల పరిరక్షణ కోసం హైదరాబాద్– శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలు 40 కిలోమీటర్ల వేగం కంటే ఎక్కువగా నడపరాదని తెలంగాణ సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

# రైతులను నమ్ముకున్న కెసిఆర్

## వారిని పరామర్శిస్తూ ఎన్నికల ప్రచారం

## బస్సుయాత్రకు శ్రీకారం చుట్టే యత్నం

## 18న బిఆర్‌ఎస్ పార్టీ కీలక సమావేశం

## కెసిఆర్ షెడ్యూల్ ఖరారు చేయనున్న పార్టీ




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు మరింత చేరువ అయ్యేలా ప్రచారం చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. రాష్ట్ర రైతాంగం వద్దకు వెళ్లి నేరుగా వారి కష్టసుఖాలను తెలుసుకోవడానికి, వారికి భరోసానివ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. భారత రాష్ట్రసమితి అభ్యర్థులకు ఎన్నికల ఖర్చులకు కూడా డబ్బులివ్వాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ నెల 18వ తేదీన తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కీలక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశం బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన జరగనుంది. 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేయబోతున్న బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థులకు కేసీఆర్ బీ ఫారాలు అందజేయనున్నారు. ఎన్నికల ఖర్చు కోసం ఒక్కో అభ్యర్థికి రూ. 95 లక్షల చెక్‌లు ఇవ్వనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇదే తరహాలో ఎన్నికల ఖర్చును సమకూర్చారు. అనంతరం పార్టీ నేతలతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. ఏప్రిల్ 18వ తేదీ గురువారం జరగనున్న ఈ సమావేశంలో అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్ పై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రస్తుతం ఏపీ సీఎం జగన్ కూడా బస్సు యాత్ర ద్వారా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ లోక్‌సభ ఎన్నికలు బీఆర్‌ఎస్ పార్టీకి కీలకంగా మారాయి. మెరుగైన ఓట్లు, సీట్లు సాధించకపోతే బీఆర్‌ఎస్ స్థానాన్ని ఆక్రమించుకోవడానికి బీజేపీ రెడీగా ఉంది. బీఆర్‌ఎస్ పార్టీకి ఒకటి, రెండు సీట్లు కూడా రావని బీజేపీ, కాంగ్రెస్ నేతలు సవాళ్లు చేస్తున్నారు. పార్టీ నేతలు కూడా నమ్మకం కోల్పోయి వరుసగా గుడ్ బై చెబుతున్నారు. ఇలాంటి సమయం లో పార్టీ మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కేసీఆర్ సర్వశక్తులు ఒడ్డాల్సి ఉంది. ఇప్పటికే పార్టీని అనేక రకాల సమస్యలు చుట్టుముట్టాయి. కేసీఆర్ తుంటి గాయం కారణంగా ప్రచారం నిర్వహించడం కూడా సమస్యగా మారింది. అయినా బస్సు యాత్ర చేయాలని కేసీఆర్ ఓ నిర్ణయానికి వచ్చారు.మరోవైపు పార్టీ నేతలంతా తమ శక్తివంచన లేకుండా బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రయత్నిస్తున్నారు. హరీష్ రావు, కేటీఆర్ తో పాటు సీనియర్ నేతలు విస్తృతంగా పర్యటిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్, జహీరాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ సీట్లలో భారీ మెజార్టీ వచ్చిందని.. ఆయా స్థానాలతో పాటు కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి స్థానాలను కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇకపోతే కేసీఆర్ కీలక అంశాలపై స్పందించడం లేదు. కాళేశ్వరం కుంగిపోవడం.. ఫోన్ ట్యాపింగ్ అంశాలపై తాను టీవీల్లో కూర్చుని ప్రజలకు అన్నీ చెబుతానన్నారు. కానీ ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. కవిత అరెస్టుపైనా ఆయన స్పందించలేదు. వీటన్నింటిపై బస్సు యాత్రలో మాట్లాడతారన్న అభిప్రాయం వినిపిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత కాళేశ్వరం, అప్పులు, అవినీతి, ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేపట్టింది. అయితే దీనిని కప్పిపుచ్చుకేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను నమ్మి మోసపోయామని తెలంగాణ ప్రజలు చింతిస్తున్నారని అంటూ కెటిఆర్, హరీష్ రావు తదితరులు ప్రచారం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామిని కూడా సక్రమంగా అమలు చేయలేకపోయిందనేది ప్రజల్లో ఉందని విమర్శలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. ఈ క్రమంలో కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న పరిస్థితి నెలకొందని బిఆర్‌ఎస్ ప్రచారం చేసుకుంటోంది. ఈ క్రమంలో పార్టీ ప్రతిష్టను కాపాడుకోవాలంటే రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అత్యధిక ఎంపి సీట్లు గగెలవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా అధినేత కేసీఆర్ ప్రచార సరళిని రూపొందించనున్నారు. ఇప్పటికే జరిపిన బహిరంగ సభలకు విపరీతమైన ప్రజా స్పందన వెల్లువెత్తుతున్న నేపథ్యంలో.. తెలంగాణ ప్రజలకు మరింత చేరుకావాలని అధినేత కేసీఆర్ నిర్ణయించారు. కాంగ్రెస్ తెచ్చిన కరువుకు అల్లాడుతున్న రాష్ట్ర రైతాంగం వద్దకు వెళ్లి వారి కష్ట సుఖాలను తెలుసుకోవ డానికి, వారికి భరోసానివ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏప్రిల్ 18వ తేదీ గురువారం జరగనున్న ఈ సమావేశంలో అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్ పై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారు.

# తెలంగాణలో అనూహ్య ఫలితాలు

## 8 సీట్లు కాంగ్రెస్ గెల్చుకునే అవకాశం

## 6 సీట్లతో సత్తా చాటనున్న బిజెపి

## కేవలం 2 సీట్లకే పరిమితం కానున్న బిఆర్‌ఎస్

## హైదరాబాద్ సీటును మరోమారు గెల్చుకోనున్న ఓవైసీ

## ఇండియా టీవీ–సీఎన్‌ఎక్స్

## ఒపీనియన్ పోల్ వెల్లడి


**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో తెలుగు రాష్ట్రాల్లో ప్రచారపర్వం ఊపందుకుంది. పార్టీలకు అతీతంగా సీట్లు ఖరారైన అభ్యర్థులంతా ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీల తరఫున ప్రధాన నేతలు కూడా విస్తృతంగా పర్యటించి ప్రచారం చేస్తున్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కెఇటిరా÷– తదితరులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ముఖ్యంగా తెలంగాణ బరిలో ప్రధాన పోటీదారులుగా ఉన్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం కొనసాగిస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా ఎక్కువ స్థానాలు గెలుచేది తామంటే తామంటూ ఏ పార్టీకి ఆ పార్టీ విశ్వాసం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇండియా టీవీ–సీఎన్‌ఎక్స్ ఒపీనియన్ పోల్ ఆసక్తికరమైన ఫలితాలను మంగళవారం వెలువరించింది. తెలంగాణలో 17 సీట్లకు గాను కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 8 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని పేర్కొంది. ఇక బీజేపీ 6 స్థానాలను కైవశం చేసుకోనుందని అంచనా వేసింది. ఇక మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ పార్టీ కేవలం 2 సీట్లకే పరిమితం అయ్యే అవకాశాలున్నాయని విశ్లేషించింది. హైదరాబాద్ ఎంపీ స్థానంలో ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ గెలిచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా ఖరారైన మాధవిలత చేతిలో ఒవైసీ ఓడిపోయే అవకాశాలు లేకపోలేదని ఇండియా టీవీ – సీఎన్‌ఎక్స్ ఒపీనియన్ పోల్ విశ్లేషించింది. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకే దశలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి. ఇక మొత్తం ఏడు దశల్లో జరగనున్న లోక్‌సభ పోల్స్–2024 ఏప్రిల్ 19న తొలి దశతో షురూ కానున్నాయి. మొత్తం 44 రోజుల పాటు కొనసాగనున్న ఎన్నికల పక్రియలో 10.5 లక్షల పోలింగ్ బూత్‌లలో 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. ఇందులో 49.7 కోట్ల మంది పురుషులు, 47.1 కోట్ల మంది స్త్రీలు ఉన్నారని ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించిన విషయం తెలిసిందే. కాగా ఏప్రిల్ 19న మొదటి దశ, ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20, మే 25, జూన్ 1న తదుపరి దశలు వరుసగా జరగనున్నాయి.

# నల్లగొండలో ప్రచారంలో కంచర్ల వెనుకంజ

## అభ్యర్థిని మార్చే యోచనలో బిఆర్‌ఎస్

## తెరపైకి ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి ?



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ పక్రియ ఏప్రిల్ 18న ప్రారంభమవుతుంది. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించి, ప్రచారాన్ని ప్రారంభించాయి. అయితే కాంగ్రెస్ మాత్రం ఖమ్మం, హైదరాబాద్, కరీంనగర్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేదు. బీఆర్‌ఎస్, బీజేపీ అన్ని స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించింది. తాజాగా నల్గొండ ఎంపీ అభ్యర్థిని బీఆర్‌ఎస్ మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ తేరా చిన్నపరెడ్డిని తెరపైకి తీసుకుని వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితుల ఆధారంగా ఇక్కడి అభ్యర్థి కొంత బలహీనంగా ఉన్నారని, అభ్యర్థిని మారిస్తేనే పోటీలో ఉండగలుగుతామని బీఆర్‌ఎస్ భావిస్తోంది. దీంతో నల్గొండ ఎంపీ అభ్యర్థిగా ఇప్పటికే కంచర్ల కృష్ణారెడ్డిని ప్రకటించారు. ప్రచారాన్ని ప్రారంభించారు. పార్టీ నిర్వహించిన సర్వేలో కృష్ణారెడ్డి వెనుకపడ్డారని తెలుస్తోంది. ఆయన ఏకంగా మూడో స్థానంలో ఉన్నారని.. ఇలా అయితే ఈ నియోజకవర్గంలో పోటీ ఇవ్వలేమని, అభ్యర్థిని మారిస్తే పోటీలో ఉండొచ్చనే ఆలోచన గులాబీ బాస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నల్గొండ ఎంపీ అభ్యర్థిగా కృష్ణారెడ్డి స్థానంలో మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నప్పరెడ్డిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థి మార్పుపై బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.చిన్నప్పరెడ్డిని ఎంపీ అభ్యర్థిగా ప్రకటిస్తారా లేదా ఇంకా ఎవరినైనా కొత్త అభ్యర్థిని తెరపైకి తీసుకువస్తారా అనేది తెలియాల్సి ఉంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ఓటుసర్‌ప్రైజ్‌ల సమాహారం..

ఎమోషన్స్‌ను పండించడంలో రాజమౌళి మాస్టర్. టెక్నికల్‌గా ఆయన సినిమాలు బావుంటాయనే చాలామంది అనుకుంటుంటారు. నిజానికి భావోద్వేగాల ఆవిష్కరణే ఆయన ప్రధాన బలం. 'స్టూడెంట్ నంబర్ 1' నుంచి 'ఆర్‌ఆర్‌ఆర్' వరకు ఆయన సినిమాలన్నీ భావోద్వేగ ప్రయాణాలే. రానున్న మహేశ్ సినిమా కూడా కథాపరంగా ఉద్వేగపూరితంగానే ఉంటుందని టాక్ నడుస్తున్నది.

# రజనీ చిత్రంలో విలన్‌గా?

రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'వెట్టయాన్'.'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. వాణిజ్య హంగులు కలబోసిన సామాజిక సందేశాత్మక కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రంలో అమితాబ్ బచ్చన్, ఫహాద్ ఫాజిల్, రానా, రితికా సింగ్ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో రానా ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారని తెలిసింది. విద్యా వ్యవస్థలోని అవినీతి, అరాచకాలను చర్చిస్తూ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. టెక్నాలజీపై మంచి పట్టున్న ట్కస్టైలిష్ విలన్ పాత్రలో రానా పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుందని చెబుతున్నారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నది.



# తెలుగులో అరంగేట్రానికి సిద్ధం?

'ప్రేమలు' చిత్రంతో యువతరం హృదయాలను దోచుకుంది మలయాళీ సోయగం మమితా బైజు. చూడముచ్చటైన రూపం, చక్కటి అభినయంతో ప్రేక్షకుల్ని మెప్పించింది. 'ప్రేమలు' తెలుగు వెర్షన్ కూడా అద్భుతమైన ఆదరణ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఈ భామకు తెలుగులో కూడా భారీ ఆఫర్లొస్తున్నాయట. తాజా సమాచారం ప్రకారం విజయ్ దేవరకొండ సరసన మమితా బైజు నటించ నుందని వినికిడి. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కించబోతున్న విషయం తెలిసిందే. కొద్ది మాసాల క్రితం ఈ సినిమా లాంఛనంగా ప్రారంభ మైంది.త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. తొలుత ఈ చిత్రంలో శ్రీలీలను కథానాయికగా తీసుకున్నారు. అనివార్య కారణాల వల్ల ఆమె తప్పుకున్నట్లు తెలిసింది.





# నందీశ్వరుడుగా ప్రభాస్?



# మత్తెక్కించే అందాలతో పిచ్చెక్కిస్తున్న దుషారా విజయన్

# పార్టీ మార్పు పై వివరణ ఇచ్చిన ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**

మండల కేంద్రంలో ఎంపీపీ శ్రీ విద్యా రాజు మాట్లాడుతూగత కొన్ని రోజులుగా మాపై మండల బి ఆర్ యస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించంచారు. మండలంలో అభివృద్ధి పనులకు సంబంధించి కల్వలపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్డు పనులు చేస్తుండగా మా పనులకు అధికారులు అడ్డుపడడం జరిగింది.ఎందుకు అడ్డుపడుచున్నారు అని వారిని అడగగా మీ పంట పొలం దగ్గర సీసీ వేస్తున్నారని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డ ఆపమన్నారని చెప్పగా మేము వెళ్లి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి మాకు భూమే లేదని మాకు కుంట కూడా భూమి లేదని చెప్పి మీకు మా గ్రామ కాంగ్రెస్ నాయకులు తప్పుడు సమాచారం ఇచ్చారని సీసీ రోడ్డు విషయం మాట్లడడం జరిగింది.తర్వాత శాసనసభ్యులు వేసుకోమని చెప్పారు.దీనిని కొంతమంది నాయకులు వక్రీకరించి పార్టీ మారుతున్నారని ముందే లైన్ క్లియర్ అయింది అని మాపై ఆరోపణ చేస్తున్నారు.మేము వార్డు సభ్యులు గా గెలిచి వైస్



సర్పంచ్ ,ఎంపీటీసీ,ఎంపీపీ ఒకే టర్మ్ లో నాలుగు పదవులు ఇచ్చి మాపై నమ్మకం పెట్టుకొని మాకు సహకరించిన మా ప్రజానీకాన్ని కాదని మేము ఎలాంటి నిర్ణయం తీసుకోము.2012 లో కాంగ్రెస్ నుండి టీ ఆర్ యస్ లో చేరి నప్పటి నుండి ఇప్పటి వరకు తెలంగాణ ఉద్యమంలో, పార్టీలో నిజాయితీ గా నిబద్ధతతో, పనిచేస్తున్నాము. దయచేసి మా లాంటి వారిపై తప్పుడు ప్రచారం మానుకోవాలి.మేము రాజకీయంగా ఎదగడం ఇష్టం లేక మాపై ఈర్ష తో, కుళ్ళు బుద్ధి తో ,తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాళ్ళ మాదిరిగా మేము పూటకు ఒక్క పార్టీ లో ఉండము .అని అన్నారు.ఈ వివరణ మాకు ఓటు వేసి మమ్మల్ని గెలిపించిన ప్రతి వారికి తెలియజెస్తున్నాము.దయచేసి అసత్య ప్రచారం నమ్మకండి.బి ఆర్ యస్ మండల నాయకత్వాన్ని మేము హెచ్చరిస్తున్నము.గుర్తుంచుకోండి మూతులు నాకే రాజకీయం మేము చెయ్యము.సమయం వస్తే ఎవరి నిజాయితీ ఏంటో మండల ప్రజలకు తెలుసు మాపై ఇప్పటికైనా అసత్య ప్రచారం ఆపడం అందరికీ మంచిది.

## జిల్లాలోని పలు మిల్లులపై రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారుల ఆకస్మిక తనిఖీలు.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం సూర్యాపేటజిల్లా అధికారుల అదుపులో సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య.సూర్యాపేటలోని జమ్మిగడ్డ అపార్ట్మెంట్ లో ఇమ్మడి సోమనర్సయ్య ను అదుపులోకి తీసుకొని తిరుమలగిరి తన మిల్లుకు తరలించినట్లు సమాచారం.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి సి ఏం ఆర్ కోసం ఇచ్చిన వందల కోట్ల విలువ చేసే ధాన్యాన్ని పక్కదారి పట్టించినట్లు వచ్చిన సమాచారంతో సూర్యాపేట, తిరుమలగిరి, గరిడేపల్లి, కోదాడ తదితర ప్రాంతాల్లో తనిఖీలు జరుగుతున్నట్లు సమాచారం. సూర్యాపేట మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య కూడా ఈ జాబితాలో ఉండడంతో తిరుమలగిరిలోని రెండు మిల్లుల్లో రెవిన్యూ, విద్యుత్, సివిల్ సప్లై తదితర శాఖల అధికారులు మిల్లుకు కేటాయించిన ధాన్యం, ప్రస్తుతం అక్కడ ఉన్న స్టాక్ వివరాలు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## ఏప్రిల్ 18 గురువారం జనగామ వ్యవసాయ మార్కెట్కు సెలవు... జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర...

**జనగామ, అక్షిత ప్రతినిధి :**

జిల్లా యంత్రాంగం ఏప్రిల్ 18 గురువారం రోజున జనగామ వ్యవసాయ మార్కెట్ కు సెలవు ప్రకటించింది. వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు వ్యవసాయ ఉత్పత్తులు నిండుగా ఉన్నందున మార్కెట్ యార్డ్ ను ఖాళీ చేయుట కొరకు అలాగే బుధవారం శ్రీరామనవమి పండుగ ఉన్నందున ఈనెల 18 గురువారం రోజున యంత్రాంగం జనగామ వ్యవసాయ మార్కెట్ కు సెలవు ప్రకటించింది. రైతు సోదరులు ఎలాంటి వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ యార్డ్ కు తీసుకురావద్దని మార్కెట్ వినియోగదారులను ఆయన కోరారు.

## ఆరూరి రమేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని 167వ బూతు అధ్యక్షులు నేతావత్ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు బిజెపి కార్యక్రమంలో రాయపర్తి మండల పార్లమెంటు ఎన్నికల కన్వీనర్ నూనె అనిల్ పాల్గొని బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ ను గెలిపించాలని బూతులో ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పథకాలు తీసుకెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చినటువంటి నిధులను ప్రతి వ్యక్తికి తెలియజేయాలని ప్రతి బూతు నుండి 60 శాతం ఓట్లు బిజెపికి వేయించే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి వరంగల్ అభ్యర్థి మన ఆరూరి రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మరోసారి నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్ యువమోర్చా రాయపర్తి మండల అధ్యక్షులు గోరంట్ల ప్రభాకర్ బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు మనోధైర్యం కల్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

18వ డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు పోలెపాక ప్రశాంత్ కు ఇటీవల సర్జరీ జరుగడంతో మంగళవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో కిషన్

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

తగిన జాగ్రత్తలను తీసుకుంటూ వడదెబ్బ తగలకుండా చూసుకోవాలని, కొలత ప్రకారం పనులను పూర్తి చేసి కేటాయించిన రోజు వారి కూలిని పొందాలని ఉపాధి హామీ కూలీలకు మంగళవారం రోజు రాయపర్తి మండలం ఎంపీడీవో జి కిషన్ సూచించారు. మండలంలోని ఊకల్లు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో కిషన్ ఉపాధి హామీ కూలీలకు తగు సూచనలు చేసి వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శాంతిరాజ్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక కారోబార్ శ్రీనివాస్ ఆశా వర్కర్ వసుంధర తదితరులు పాల్గొన్నారు.



## మాటల్లో సామాజిక న్యాయం చేతల్లో సంపన్నులకు సాయం : యం. వి. రమణ

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పూలే, అంబేద్కర్, విగ్రహాలకు పూలదండలు వేసి సామాజిక న్యాయం గురించి గొప్పగా చెబుతున్న పాలకులు సంపన్నులకు ఊడిగం చేస్తున్నారని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం.వి.రమణ అన్నారు. మంగళవారం జనగామ లోని ప్రజా సంఘాల కార్యాలయంలో సాంబరాజు యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఇటీవల నరేంద్ర మోడీ అంబేద్కర్ లేకుంటే నేను ప్రధానిని అయ్యే వాడిని కాదని అంబేద్కర్ ని కీర్తిస్తూనే మరోవైపున ఆయన రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాడని విమర్శించారు. సంక్షేమ రంగంలో విద్యా వైద్యం ఉండాలని అవి ప్రైవేట్ రంగంలో ఉండకూడదని అంబేద్కర్ చెప్పిన మాటలను పాలకులు తుంగలో తొక్కుతున్నారని ఫలితంగా పేదవాళ్ల కష్టార్జితంలో నూటికి 70 రూపాయలు విద్య వైద్యంపై ఖర్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లు రద్దు చేయాలని తద్వార సామాజిక న్యాయానికి సమాధి చేయాలని బిజెపి సర్కార్ యోచిస్తుందన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో చేతివృత్తిదారులకు చేసింది ఏమీ లేదని అన్నారు. బీసీ కుల గణన చేపట్టాలని అనేక ఆందోళనలు చేసినప్పటికీ బీసీనని చెప్పుకుంటున్న నరేంద్రమోడీ పెడచెవిన పెడుతున్నాడని



ఆవేదన వ్యక్తం చేశారు.సామాజిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ మాసంలో జరిగే పూలే అంబేద్కర్ జన జాతర కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 27 న జనగామలో జరిగే జిల్లా సదస్సులో పెద్ద ఎత్తున చేతివృత్తిదారులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుటి దేవదానం, బొట్ల శేఖర్, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య, బాల్న వెంకట మల్లయ్య, జిఎన్పిఎస్ అధ్యక్ష కార్యదర్శులు సాదం రమేష్, టి ఆర్ వి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎదునూరి మదర్, మైలారం వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి ..కలెక్టర్ హరి చందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి**

వరంగల్- ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల యంత్రాంగాలు సిద్ధంగా ఉండాలని నల్గొండ జిల్లా కలెక్టర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన కోరారు. మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆమె వరంగల్ -ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలతో సంబంధం ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకుగాను ఆయా జిల్లాల నుండి అవసరమైన





సిబ్బంది వివరాలను, అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్స్ ల వివరాలను తక్షణమే సమర్పించాలని కోరారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల రూట్ మ్యాప్, ఇంటర్మీడియటరి డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్ కేంద్రాల వివరాలను సైతం సమర్పించాలని కోరారు. ఆయా జిల్లాలలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల అభ్యంతరాలను చాలని అన్నారు.. జిల్లాస్థాయి అధికారులను, ప్రత్యేకించి పార్లమెంటు ఎన్నికలలో నోడల్ అధికారులుగా వ్యవహరించిన వారినే ఎమ్మెల్సీ ఎన్నికలకు సైతం నోడల్ అధికారులుగా నియమించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల రూట్లు, రూట్ మ్యాప్ లు తయారు చేయాలని, అవసరమైన పోలింగ్ సామాగ్రి, వాహనాలు వంటి వాటి విషయంలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని, బడ్జెట్ వివరాలను సైతం ముందే పంపించాలని కోరారు .నిర్దేశించిన సమయంలోగా అభ్యంతరాలు అన్నింటిని పరిష్కరించాలని చెప్పారు. పట్టబదులు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలను ఆమె తెలియజేస్తూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల నిర్వహణకు అందరూ సంసిద్ధంగా ఉండాలని కోరారు. ఆయా జిల్లాల నుండి జిల్లా కలెక్టర్లు, నల్గొండ రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.




## రైతన్నను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

### డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు.గతవారం జనగామ వ్యవసాయ మార్కెట్ లో జరిగిన సంఘటన పై పార్టీ తరపున వెంటనే స్పందించి వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి, రైతులతో, అధికారులతో మాట్లాడడం జరిగిందని, జరిగిన సంఘటన పై బాధ్యులైన అధికారి పై చర్యలు తీసుకోవాలని సూచించడంతో వెంటనే చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏ రోజుకు ఆ రోజు కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు వ్యవసాయ మార్కెట్ పై ప్రత్యేక దృష్టి సారించి రైతుల ఇబ్బందులను పరిష్కరిస్తూ మద్దతు ధర ఇప్పించడం అభినందనీయం అన్నారు. వచ్చే వర్షాకాల సీసన్ నుండి అదనంగా 500 రూపాయలు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఆగస్టు 15 నుండి రెండు లక్షల రూపాయల రుణమాఫీని ఖచ్చితంగా అమలు చేయడం కోసం ముఖ్యమంత్రి సోమవారం ప్రకటించారన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న మన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించి కేంద్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేలా రైతులు, ప్రజలు సహకరించాలని ప్రజాస్వామ్యానికి ప్రాణం పోయాలని ఆయన కోరారు.

## గ్లాసు గుర్తుపై వీడిని సందిగ్ధత

### హైకోర్టులో జనసేనకు అనుకూల తీర్పు

**అమరావతి, అక్షిత ప్రతినిధి:**

జనసేన పార్టీకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఊరట కల్పించింది. పార్టీ సింబల్ పై దాఖలైన పిటిషన్ ను తోసిపుచ్చింది. దీంతో గాజు గ్లాసు గుర్తు జనసేనకే చెందనుంది. ఈమేరకు మంగళవారం ఏపీ హైకోర్టు తీర్పు వెల్లడించింది. గాజు గ్లాసు కోసం తాము దరఖాస్తు చేసుకుంటే ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా దానిని జనసేనకు కేటాయించిందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఏపీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెలువరించనున్నట్లు వెల్లడించింది. ఏపీ హైకోర్టు తీర్పుతో గ్లాసు గుర్తు తమకే దక్కడంపై జనసైనికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జనసేన పార్టీ

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

సుశిక్షితులైన సైనికుల్లా సమరోత్సాహంతో పని చేయాలి



వార్త 7లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం, 17 ఏప్రిల్ 2024 పేజీలు : 8


# విధులు జాగ్రత్తగా చేపట్టాలి

## సిబ్బందికి కలెక్టర్ హరి చందన దిశా నిర్దేశం



నల్గొండ, అక్షిత ప్రతినిధి : లోక సభ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు నియమించిన సిబ్బంది అందరూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన లోకసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాంబర్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు నియమించిన అధికారులు, సిబ్బందితో సమావే శమయ్యారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించే ప్రక్రియలను ఒక్కో సిబ్బంది తో వారు చేయవలసిన విధులపై జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా...మిగతా 2లో



# డిప్యూటి మేయర్ భర్త బెదిరింపులు

వార్త 8లో



# 18 న నోటిఫికేషన్ జారీ

## అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ

## కలెక్టర్ హరి చందన

వార్త 2లో



# బూర నర్సయ్య గౌడ్ గెలుపుకై ఇంటింటా ప్రచారం

వార్త 8లో



వార్త 2లో

# భద్రాచలంలో శ్రీరామ నవమికి సర్వం సిద్ధం

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

# చిన్న చిన్న నేరాల అదుపుకు కేసుల నమోదు

## సికింద్రాబాద్ నార్త్ జోన్ డిసిపి రోహిణి ప్రియదర్శిని



వార్త 2లో



# పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి..

వార్త 8లో

# విధులు జాగ్రత్తగా చేపట్టాలి








(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు సమర్పించే బ్యాంకు ఖాతా ,ఫోటోగ్రాఫ్, ప్రతిపా దకులు తదితర అంశాలకు సంబంధించి సూచన లు చేశారు. నామినేషన్లకు సంబంధించి సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని , నామినేషన్ల కోసం ప్రత్యేకించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు ఎన్నికల సంఘానికి పంపించే నివేదికలు జాగ్రత్తగా పరిశీలించి పంపించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లోకసభ ఎన్నికల సం దర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్, ఎన్నికల అనుమతులను ఇచ్చే సువిధ విభాగం, ఎన్నికల వ్యయనిర్వహణకు ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ విభాగాలను తనిఖీ చేసి ఆయా టీముల పని తీరును పరిశీలించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# 18 న నోటిఫికేషన్ జారీ

## అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ

## కలెక్టర్ హరి చందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

లోకసభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18న నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు, ఆ రోజు నుండే నామినేషన్ల స్వీకరణ ఉంటుందని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి , నల్గొండ లోక సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు.మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల18 వ తారీఖు నుండి 25వ తారీకు వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నల్గొండ కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. సెలవు దినాలలో లో నామినేషన్ల స్వీకరణ ఉండదని,పోటీ చేసే అభ్యర్థులు ఫామ్ 2ఏలో అన్ని వివరాలను పూరించి నామినేషన్ దాఖలు చేయాలని తెలిపారు. ఒక అభ్యర్థి నాలుగు షెట్ల వరకు గరిష్టంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చని వెల్లడించారు.లోక్ సభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు జనరల్ అభ్యర్థులు 25 వేల రూపాయల సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 12,500 రూపాయల సెక్యూరిటీ డిపాజిట్ తో పాటు, కుల ధృవీకరణ పత్రాలు సమర్పించాలన్నారు. గుర్తించిన రాజకీయ పార్టీల అభ్యర్థులను ఒకరు ప్రతిపాదిస్తే సరిపోతుందని, గుర్తింపు పొందని రాజకీయ పార్టీ, అలాగే స్వతంత్ర అభ్యర్థులను మాత్రం పదిమంది ప్రతిపాదించవలసి ఉంటుందన్నారునామినేషన్ తో పాటు ఫామ్- 26 ద్వారా ఆఫిడవిట్ దాఖలు చేయలని,ఈ అఫిడవిట్లో విద్యార్హతలు, కేసులు , క్రిమినల్ యాంటిసిడెన్స్ తప్పనిసరిగా పొందుపరచాలని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థి 25 సంవత్సరాలు వయసు కలిగి. ఉండి, భారతీయుడై ఉండలని, ఏదైనా నియోజకవర్గము నుండి ఓటరుగా నమోదయి ఉండాలని ,అయితే సంబంధిత రిటర్నింగ్ అధికారి నుండి ఆ విధంగా ధ్రువపత్రాన్ని తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు.నామినేషన్ కి ముందే ఎన్నికల ఖర్చు నిర్వహణ కోసం ఏదేని జాతీయ బ్యాంకులో బ్యాంకు ఖాతా తెరవాలని,నామినేషన్ వేసే ముందు బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించా లన్నారు.నల్గొండ లోకసభ నియోజకవర్గంలో 2061 పోలీస్ స్టేషన్లో 17 లక్షల 22,521 మంది ఓటర్లు ఉన్నారని , వీరిలో 18-19 వయసు గ్రూపు వాళ్ళు 60116 మంది ఓటర్లు ఉండగా,85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్స్ 9587 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు.ఈ సీనియర్ సిటిజన్స్ కి హెూం వోటింగ్ సదుపాయం కల్పించామని చెప్పారు. వీరితో పాటు పిడబ్ల్యుడి ఓటర్స్ 33865 మంది,736 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారన్నారు .నామినేషన్ల స్వీకరణ సందర్భంగా 100 మీటర్ల పరిధిలో ఇతరులకు అనుమతి ఉండదని. అభ్యర్థి తో పాటు మరో నలుగురు వ్యక్తులు, మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు.ఎన్నికల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని అన్ని టీమ్స్ నోడల్ ఆఫీసర్స్ సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. ఆన్లైన్లో అయితే సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని, ఆఫ్లైన్లో అయితే 6 ఏ ఆర్ ఓ కార్యాలయాలలో అనుమతులు తీసుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ, ఇప్పటివరకు 9.18 కోట్ల విలువగల నగదు , మద్యం,ఆభరణాలు సీజ్ చేశామని, 3 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులు వాడపల్లి నాగార్జునసాగర్ అడవిదేవులపల్లిలో ఏర్పాటు చేసి తనిఖీ పటిష్టం చేశామన్నారు. వీటితోపాటు ఇంటర్ డిస్టిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని , ఎక్కడ ఏ చిన్న అనుమానం వచ్చినా తనికి చేసి కేసులు నమోదు చేస్తున్నామని ,ఇప్పటివరకు 184 కేసులలో నగదు ఆభరణాలు వంటివి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్, మీడియా నోడల్ అధికారి ,పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, కేంద్ర ప్రభుత్వ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వరరావు, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యు. వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.




# చిన్న చిన్న నేరాల అదుపుకు కేసుల నమోదు

## సికింద్రాబాద్ నార్త్ జోన్ డిసిపి రోహిణి ప్రియదర్శిని







**బేగంపేట, అక్షిత ప్రతినిధి :**

చిన్న చిన్న నేరాల అదుపులో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 1020 ఈ-పేటి కేసులు నమోదు చేశామని సికింద్రాబాద్ నార్త్ జోన్ డిసిపి రోహిణి ప్రియదర్శిని, పి.అశోక్ లు తెలిపారు. బహిరం గంగా పొగ త్రాగడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, అర్ధరాత్రి వరకు దుకాణాలు, వ్యాపార సంస్థలు తెరచి ఉంచడం, వాహనాల నెంబర్ ప్లేట్ లేకుండా, ధ్వంసం చేయడం లాంటి నేరాలకు పాల్పడిన కేసుల్లోగత జనవరి ఒకటి నుంచి ఏప్రిల్ 15 వరకు 24,741 కేసులు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పర్చగా 11,705 కేసులలో జరిమానా విధించా రని, 133 మందికి జైలు శిక్ష విధించారని తెలిపా రు. 10,637 కేసులను నేరుగా పోలీసులు జరిమానా విధించారని తెలిపారు. శాంతి భద్రతల క్రమబద్దీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయ న తెలిపారు. ఆయన వెంట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి, బేగంపేట ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సీహెచ్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో శ్రీరామ నవమికి సర్వం సిద్ధం

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

భద్రాద్రి/ అక్షిత బ్యూరో :
భద్రాచలంలో 17వ తేదీన జరుగనున్న శ్రీ సీతారామ చంద్రస్వామి మహెూత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం కలెక్టర్ స్వామి వారి కళ్యాణ వేడుకలు జరుగనున్న మిథిలా స్టేడియంలో ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తుల రద్దీ, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రతి సెక్టార్ లో కూలర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల సౌకార్యార్థం పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్ళలో మంచినీరు సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. అత్యవసర వైద్య సేవల కొరకు అత్యవసర చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్య సేవలపై వైద్యాదికారులకు తగు సూచనలు చేశారు.అనంతరం అంబులెన్స్ ను పరిశీలించారు.

# యూపీఎస్సీ సివిల్స్ 2023 ఫలితాలు విడుదల

## వరంగల్ నుంచి ముగ్గురికి ర్యాంకులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

(యుపిఎస్సీ)యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్స్- 2023 ఫలితాలు విడుదలయ్యాయి. 1,016 మందిని యూపీఎస్సీ ఎంపిక చేసింది. ఆదిత్య శ్రీవాత్సవకు తొలి ర్యాంకు రాగా, రెండో ర్యాంకు అనిమేష్ ప్రదాన్, దోనూరి అనన్య రెడ్డికి మూడో ర్యాంకు వచ్చింది. నాలుగో ర్యాంకు పీకే సిద్ధార్థ్ రామ్ కుమార్, ఐదో ర్యాంకు రుహనీకి వచ్చింది. జనరల్ కేటగిరి కింద 347, ఈడబ్ల్యూఎస్ కింద 115, ఓబీసీ కింద 303, ఎస్సీ కేటగిరి కింద 165, ఎస్టీ కేటగిరి కింద 86 మందిని ఎంపిక చేశారు. 180 మంది ఐఏఎస్ పోస్టులకు, 37 మంది ఐఎఫ్ఎస్ పోస్టులకు, 200 మంది ఐపీఎస్ పోస్టులకు, 613 మంది సెంట్రల్ సర్వీసెస్ గ్రూప్ ఏ పోస్టులకు, 113 మంది గ్రూప్ బీ సర్వీసులకు ఎంపికయ్యారు.

**ఉమ్మడి వరంగల్ నుంచి ముగ్గురు..**




ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముగ్గురికి ర్యాంకులు వచ్చాయి. ఇందులో వరంగల్ టౌన్ కు చెందిన జయసింహారెడ్డి(103, గీసుకొండ మండలం అనంతరం గ్రామానికి చెందిన సయింపు కిరణ్(668), వరంగల్ శివనగర్ కు చెందిన కోట అనిల్ కుమార్(764)లు ర్యాంకులు సాధించి, వరంగల్ సత్తాచాటారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయానికి కృషి చేస్తాం

**చేర్యాల(కొమురవెల్లి)ఏప్రిల్ 16 అక్షిత ప్రతినిధి:**

భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయంలో మా పాత్ర కీలకంగా ఉంటుందని కొమురవెల్లి మండల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలను ఆదుకున్నది కాంగ్రెస్ పార్టీని ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీ ల పథకం విజయవంతంగా కొనసాగుతున్న తరుణంలో,ఈ దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ కావాలంటే బడుగు బలహీన వర్గాలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. రేపు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం గ్రామాల్లోని ప్రజల దగ్గరికి వెళ్లి కార్మిక కర్షక వర్గాన్ని చైతన్య పరుస్తూ భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్



పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, కొమురవెల్లి గ్రామ శాఖ లింగంపల్లి అధ్యక్షులు కనకరాజ్, నాయకులు జనగాం శ్రీకాంత్ , ఎంకి కనకయ్య, కంకణాల ప్రవీణ్, మల్లం చందు,ఏర్పుల రాజు, మాట్లా మురళి తదిరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి నాయకత్వంలో చామల కిరణ్ గెలుపుకి కృషి చేస్తాం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయంలో మా పాత్ర కీలకంగా ఉంటుంది. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో పార్టీ విజయానికి కృషి చేస్తాం. మంగళవారం రోజు జనగామ పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జనగామ కురుమ సంఘం, బిల్డింగ్ కాంట్రాక్టు అసోసియేషన్ అధ్యక్షులు బాల్దె మల్లేశం, యేంద్రు వైకుంఠం అధ్యక్షతన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలను ఆదుకున్నది కాంగ్రెస్ పార్టీని ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీల పథకం విజయవంతంగా కొనసాగుతున్న తరుణంలో ఈ దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ కావాలంటే బడుగు బలహీన వర్గాలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో మేము చేరామని రానున్న ఎన్నికల్లో జనగామ నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో అన్ని వర్గాల ప్రజల దగ్గరికి వెళ్లి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం కోసం నిరంతరం కృషి చేస్తామని, అహర్నిశలు పనిచేసే వారి విజయంలో కీలక పాత్ర పోషిస్తామని ఈ సందర్భంగా అన్నారు. అలాగే వివిధ సామాజిక వర్గాలకు సంబంధించినటువంటి నాయకులను కార్మిక కర్షక మేధావి వర్గాన్ని చైతన్య పరుస్తూ ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వారు అన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి నాయకత్వంలో మేమందరం కూడా ముందుకు సాగుతామని సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కే. శ్రీనివాస్, గాదరి సిద్ధ రాములు, రేవెల్లి రామచందర్, గాదరి పవన్ కళ్యాణ్ ,సాయికిరణ్, ప్రవీణ్, గవ్వల శ్రీను ,కెమిడి ఉపేందర్, బాల్దె మైసయ్య, గవ్వల శ్రీనివాస్, బర్ల సిద్ధులు, బాల్దె శ్రీశైలం,అయిల రాములు,తోటకూరి మైసయ్య, బేజాడి కేశవులు, జట్ట యాదగిరి, బుగ్గ నర్సింహులు, బాల్దె సత్తయ్య, బాలయ్య, శ్రీను, కర్ర వెంకటేష్, గాదరి కృష్ణ, పరశురాములు, సందీప్ కుమార్, సాయికుమార్, సాయి మాధవ, మంగ బాలరాజు ,మంగ యాదగిరి, గువ్వల సత్తయ్య ,కర్రె రాములు, ఐలయ్య ,దండు మల్లేశం, మంగ రాజారం ,మంగ శంకర్ ,మంగ రామచంద్ర, మల్లేష, యాదగిరి,గుడిశా సిద్ధులు మంగరాజు, బుగ్గ శ్రీను, బడికే రాజు, మంగ రామానుజైలు, భారత సత్తయ్య, పాల్గొన్నారు.



# పొన్నాల ఆర్థిక సహాయం....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ ప్రముఖ రిపోర్టర్ బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్ తల్లి ఇటీవల స్వర్గస్తులైనారు. వారి కుటుంబానికి మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య గారి ఆదేశాల మేరకు వారికి మంగళవారం రోజు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, ఎండి మజీద్, సౌడ మహేష్, తుంగ సతీష్, పాల్గొన్నారు.

# బాధితున్ని పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని సన్నూరు గ్రామం దరియా తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తేజవత్ సంతోష్ నాయక్ కుమారుడు సమ్మక్క సారక్క జాతరకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో కాలు విరిగగా హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఇటీవల ఆసుపత్రి నుంచి ఇంటికి తిరిగివచ్చి విశ్రాంతి తీసుకుంటుండగా మంగళవారం రోజు ఎస్ ఆర్ ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు రాథోడ్ సురేందర్ నాయక్ ఎంపీటీసీ బి గోవింద నాయక్ వెంకటేశ్వర పల్లె ఉపసర్పంచ్ యాకోబు రెడ్డి సుధాకర్ రెడ్డి అమ్మిరెడ్డి తేజావత్ రవీందర్ నాయక్ కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మోది పాలనతోనే తెలంగాణ అభివృద్ధి....

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

నంగునూర్ మండలంలోని నర్మేటలో ఈరోజు బిజెపి బూతు లెవల్ అధ్యక్షులు ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బూతు లెవల్ అధ్యక్షుడు కలకుంట్ల స్వామి మాట్లాడుతూ గత 20 ఏళ్ల లేని అభివృద్ధిని తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రారంభించి తెలంగాణను మరింత ముందుకు తెచ్చింది అన్నారు. ఇప్పుడు కూడా మీ అమూల్యమైన ఓటును బిజెపి ఎంపీ అభ్యర్థి అయినటువంటి రఘునందరావుకు ఓటు వేసి బిజెపిని మరోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చేటట్టు మీ అమూల్యమైన ఓటును వేయగలరని ఇంటింటి ప్రచారంలో చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు నార్ల పురంఎల్లయ్య పప్పి, నరేష్ ,శీను లు పాల్గొన్నారు.



# గత ఎన్నికల నుండి పనిచేసిన మాస్టర్ ట్రేనర్స్ నీ ఎన్నికల విధుల నుండి తొలగించాలి

## గతంలో హరీష్ రావుకు అనుకూలంగా పని చేసినట్లు ఆరోపణ

## రాష్ట్ర ఎన్నికల కమిషన్ ,ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు పిర్యాదు

## డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్



**సిద్దిపేట ఏప్రిల్ 16 అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట నియోజకవర్గ ఎన్నికల విధులలో గత 2014 లో నియమించినప్పటినుండి నేటి వరకు ఎన్నికల మాస్టర్ ట్రేనర్స్ గా విధులు నిర్వర్తించిన అధికారులను వెంటనే మార్చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ,సిద్దిపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హయాంలో, సిద్దిపేట కలెక్టర్ గా వెంకట్రామిరెడ్డి విధులు నిర్వర్తిస్తున్న సమయంలో హరీష్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉండే, పార్టీకి అనుబంధంగా పనిచేసే కొంతమంది ఉద్యోగులను ఎన్నికల మాస్టర్ ట్రేనర్స్ గా నియమించారన్నారు .అప్పటినుండి నేటి వరకు ప్రతి ఎలక్షన్ లో వీరే ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు అని, ప్రతి ఎన్నికల్లో వీరు బిఆర్ఎస్ పార్టీకి, మాజీ మంత్రి హరీష్ రావుకు అనుకూలంగా పనిచేశారని మండిపడ్డారు. గడిచిన గత రెండు ఎన్నికల్లో సిద్దిపేటలో హరీష్ రావుకు అనుకూలంగా మెజార్టీ ఓట్ల కోసం రిగ్గింగ్ కు బి ఆర్ ఎస్ నాయకులకు సపోర్ట్ చేశారన్నారు. గతంలో హరీష్ రావు కు వచ్చిన లక్ష ఓట్ల మెజారిటీ వీరి ద్వారా ,వీరి సహాయంతో రిగ్గింగ్ చేసినవే అన్నారు .అంతేకాకుండా నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ లో కూడా అవకతవకలకు, దొంగ ఓట్లకు సహకరించినట్లు తెలిసిందన్నారు. ప్రస్తుతం బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థిగా మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి పోటీ చేస్తున్నదున్న ,ఈ మాస్టర్ ట్రైనర్స్ బిఆర్ ఎస్ కు ,వెంకట్ రాంరెడ్డి కి అనుకూలంగా పనిచేసే అవకాశం ఉందన్నారు .అంతే కాకుండా గోప్యంగా ఉంచాల్సిన ఎన్నికల అధికారుల వివరాలు ఎప్పటికప్పుడు హరీష్ రావుకు ,బిఆర్ ఎస్ నాయకులకు తెలియజేసినట్లు ఆరోపించారు. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా ఎలాంటి రిగ్గింగ్ కు పాల్పడకుండా ఉండాలంటే గతంలో జరిగిన ఎన్నికల్లో మాస్టర్ లుగా పనిచేసిన అధికారులను వెంటనే తొలగించి ఎన్నికలు సజావుగా సాగే విధంగా చూడాలన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు సందబోయిన పరశురాం, సెక్రటరీ కొరిమి రాజు, యూత్ కాంగ్రెస్ చిన్నకోడూరు మండల ప్రెసిడెంట్ ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్

## అసెంబ్లీ సెగ్మెంట్లో సమావేశాలు నిర్వహణ.

## పోస్టల్ బ్యాలెట్ పకడ్బందీగా చేపట్టాలి.

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

లోక్ సభా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు నియమించిన కమిటీలు తమ బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా నియమించిన అధికారులు వారి బాధ్యతలు చేపట్టవలసిన అంశాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, బి.ఎస్. లత లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ ప్రక్రియ మొదలవుతుందని ఆదిశగా జిల్లాలో ఎం.సి.సి బృందాలు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. అన్ని చెక్ పోస్టుల్లో మరింత నిఘా ఉంచాలని జిల్లాలో అక్రమ మద్యం, నగదు, బంగారం ఇతర వస్తువులు రాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు. వచ్చే 18న రెండో విడత ర్యాండమైజేషన్ చేపడుతామని అలాగే సింబల్స్ ప్రక్రియలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నాలుగు నియోజక వర్గాల్లో పోలీస్, సెక్టార్ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ తో పాటు సమస్యాత్మక కేంద్రాల్లో లోనా బయట కూడా వెబ్కాస్టింగ్ చేపట్టాలని సూచించారు. సీజర్ లో 181 కేసులకు గాను 162 కేసులు పరిశీలన తదుపరి విడుదల చేశామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నియమించిన బృందాలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లాలో ఎన్నికల నిర్వహణ సిబ్బంది అలాగే ఇతర అధికారులు 7194 మంది ఉన్నారని అలాగే 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 6070, 40 శాతం అంగవైకల్యం ఉన్న 16949 మందికి 12 డి అందించాని ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆయా నియోజక వర్గంలో పేసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అలాగే ఇతర జిల్లాల కూడా ఫ్రీసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వలన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. త్వరలో రెండో ర్యాండమైజేషన్ నిర్వహిస్తామని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, ఆర్.డి.ఓ లు సూర్యనారాయణ, వేణు మాధవ్, శ్రీనివాస్, నోడల్ అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.



# చామల్ల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి...

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల్ రమేష్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల రమేష్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల్ల కిరణ్ కుమార్ రెడ్డిని లక్ష మెజారిటీ తో గెలిపించాలని మన జనగామ నియోజకవర్గ అభివృద్ధిని సాధించాలని, ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.

# మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం



**చిన్నకోడూరు ఏప్రిల్ 16 అక్షిత న్యూస్:**

ఈ రోజు మండలం లోని గంగాపూర్, విఠలాపూర్ లో మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో బూత్ కమిటీ లు వేయడం జరిగింది విఠలాపూర్ గ్రామ అధ్యక్షులు గా బొల్లాబోయిన నాగరాజు, ఉప అధ్యక్షులు బాలేం ల రాజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేలికల వెంకట్ రెడ్డి, కార్యదర్శి, నల్లబోయిన తిరుపతి, బాలవేణి శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా పుచ్చాకాయల శ్రీనివాస్ రెడ్డి, ఉప అధ్యక్షులు గా బ్యాదారబోయిన నరేష్, బూత్ అధ్యక్షులు రాజి రెడ్డి, పుచ్చకాయల మధుసుధన్ రెడ్డి నియమితులయ్యారు మరియు గంగాపూర్ గ్రామ అధ్యక్షులు గా కొండి దామోదర్ రెడ్డి ఉప అధ్యక్షులు గా ఎర్ర వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్ర శంకరయ్య కార్యదర్స్ లు గా పన్యాల శ్రీనివాస్ రెడ్డి, కొండి జగదీష్,జంగిటి పర్శరాములు, ఎర్ర పోచయ్య, ఎర్ర ఉప్పాలియ్య యూత్ అధ్యక్షులు గా ఎర్ర స్వామి ఉప అధ్యక్షులు ఎర్ర శేఖర్ ప్రధాన కార్యదర్శి పన్యాల తిరుపతి రెడ్డి ఈ కార్యక్రమం లో ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం,సెక్రటరీ కోరిమి రాజు, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్,నాయకులు పుచ్చాకాయల వెంకట్ రెడ్డి, నారాయన్ రెడ్డి, రాజిరెడ్డి, బొల్లాబోయిన నాగరాజు, రాజిరెడ్డి దామోదర్ రెడ్డి, పన్యాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి - పోరాటాల వారధి సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి ఎండి. జహంగీర్ గారిని గెలిపించండి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



నిరంతరం ప్రజల తరపున నిలబడుతూ హక్కుల కోసం పోరాడే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని సిపిఐ(ఎం) పార్టీ చిట్యాల మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు.మంగళవారం రోజున చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో జహంగీర్ గెలుపు కోసం సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహత్తర తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సిపిఐ (ఎం) పార్టీ దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించినదని పేదలు, కసజీవుల తరపున నీతితో, నిజాయితీతో పోరాడుతున్న సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు నీతి, నిజాయితీల గెలుపు నిస్వార్ధత, నిబద్ధతతో గెలుపు కమ్యూనిస్టుల గెలుపు ప్రజా పోరాటాల గెలుపు అని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి దేశ సమగ్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య హక్కులు, లౌకిక విలువలు, రాజ్యాంగం పునాదుల పరిరక్షణ కోసం, దేశ ప్రయోజనాల కోసం కమ్యూనిస్టులు అవసరం అందుకే సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓట్లు వేసి సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థి జహంగీర్ ని గెలిపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి జహంగీర్, జోగు లక్ష్మయ్య, బుస్సు లింగస్వామి, కత్తుల నరసింహ, నారంరెడ్డి, గణేష్, లింగస్వామి, వెంకటేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమనిర్మాణాల పై పంజా విసిరిన అధికారులు..

## చెరువుల పై అక్షిత జాతీయ దినపత్రిక లో వరుస కథనాలతో..

## కదిలిన మూడు శాఖల. ఇరిగేషన్ రెవెన్యూ మున్సిపల్ అధికారులు...

## దుండిగల్ పెద్దచేరువు ఎఫ్ టి ఎల్ బఫ్ఫర్ లో వెలసిన అక్రమనిర్మాణాలు కూల్చివేతలు..

## చెరువు శిఖంలో అక్రమనిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు కేసులు నమోదు చేస్తాం.ఇరిగేషన్ డీ ఈ శ్రీనివాస్....

**మేడ్చల్, అక్షిత బ్యూరో**





:దుండిగల్ పురపాలక.పరిధిలోఅక్రమనిర్మాణాల పై అధికారులు ఎట్టికేలకు కొరడా రులిపించారు, అక్షిత జాతీయ దినపత్రిక వరుస కథనాలతో..ఒక ప్రక్కన స్థానికులు ఫిర్యాదులు అందడంతో ఇరిగేషన్,ా ంవెన్యూ, మున్సిపల్ అధికారులు మంగళవారం జెసిబి సాయంతో కూల్చివేతలు చేపట్టారు.. దుండిగల్ గ్రామంలోని పెద్ద చెరువు ఎఫ్ టి ఎల్ భఫర్ లో నిర్మించిన ప్రహారీని,డి.పోచంపల్లి ముల్లభాయ్ కుంట ను ఆక్రమించి నిర్మించిన ఫ్రీ కాస్ట్ ను తొలగించారు,ముల్లభాయ్ కుంట లో వెలసిన అక్రమనిర్మాణాలు తొలగింపులో ఇరిగేషన్ అధికారులు ప్రజాప్రతినిధుల సిఫార్సు లకు



తలొగ్గినట్లు విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి, దుండిగల్ పెద్ద చెరువు భఫర్ లో నిర్మించిన ప్రహా రినీ పూర్తిగా తొలగించగా డి. పోచంపల్లి. ముల్లభాయ్ కుంటలో వెలసిన అక్రమనిర్మాణాలను పాక్షికంగా రోలగించినట్లు స్థానికుల సమాచారం. దుండిగల్ బిఆర్ఎస్ స్థానిక కౌన్సిలర్ ఒత్తిడికి తలోగినట్లు పలు అనుమానాలకు తావిస్తుందని వినికిడి. రెవెన్యూ.ఇరిగేషన్ అధికారులు. దుండిగల్ మండల పరిధిలో డి. పోచంపల్లి. ముల్లభాయ్ కుంటలో స్థానిక బిఆర్ఎస్ కౌన్సిలర్. అంతరిం చిపోకుండా కుంటలను కాపాడవలసిన కౌన్సిలరే ఇలాంటి పనులు చేయడం ఏమిటని ప్రజలు విమర్శిస్తున్నారు కుంటలో మట్టిపోసి కుంటను కబ్జాచేసి ఫ్రీ కాస్ట్ నిర్మాణం చేపట్టి కబ్జాకు శ్రీకారం చుట్టాడు,ఈ మేరకు సమాచారం అందుకున్న దుం డిగల్ రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్ ఆదేశాలతో కూల్చివేతలు చేపట్టారు, కబ్జాలను కూల్చివేసేందుకు వెళ్లిన అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధి నుండి ఒత్తిడి రావడంతో మధ్యలో వెనుతిరిగినట్లు సమాచారం,ప్రభుత్వ ఆస్తులు, ప్రజా సంపదను కబ్జా చేసిన వారి పై గట్టి చర్యలు తీసుకొని నిక్కచ్చిగా ఉండాల్సిన అధికారులు పాలకులకు వత్తాసు పలకడంపై విమర్శలు వెల్లువెత్తాయి,చివరకు ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్ స్వయంగా వచ్చి ముల్లభాయ్ కుంటలో వెలసిన అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు సమాచారం.. ఇరిగేషన్ ఎఈ నిఖిత,దుండిగల్ మండల ఆర్ ఐ ప్రదీప్ రెడ్డి,రెవెన్యూ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

# యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మానసికంగా బాధపడుతూ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తపేట గ్రామం ఎర్ర కాలువ తండాకు చెందిన తేజావత్ నరసింహ (35) గత సంవత్సర కాలం నుండి భార్యతో సంసార విషయంలో గొడవలు అయ్యి పెద్దమనుషుల సమక్షంలో విడి కాగితాలు తీసుకొని విడిగా ఉంటున్నాడు. తేజావత్ నరసింహకు తన భార్య పిల్లలకు దూరంగా ఉంటున్నాడని మానసికంగా బాధపడుతూ మంగళవారం ఉదయం మండలంలోని అవంతిపురం గ్రామ శివారులో గల బాలాజీనగర్ టౌన్ షిప్ లో ఒక చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి తేజవతి లాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఈనెల 19 న సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ కు వేలాదిగా తరలిరండి...

## సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వి రమణ....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ కు వేలాది మందిగా తరలిరావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వి రమణ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున సిపిఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం రామగళ్ల అశోక్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా రమణ హాజరై మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాల హక్కులను కాపాడాని కోరుతూ అనునిత్యం అలుపెరిగిన పోరాటాల నిర్వహిస్తున్న పార్టీ సిపిఎం పార్టీ సిపిఎం పార్టీ బోనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ గత 35 సంవత్సరాలుగా నిస్వార్ధంగా నీతి నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజల మన్న నలు పొందిన గొప్ప వ్యక్తి జహంగీర్ అన్నారు. నాడు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరుల స్ఫూర్తిని అందుకొని దేశ సమగ్రత ప్రజాస్వామ్య హక్కులు భారత రాజ్యాంగ రక్షణ లౌకిక విలువలను దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడడం కోసం కమ్యూనిస్టులను పార్లమెంటుకు పంపాలని వారు



పిలుపునిచ్చారు. పోరాటాల అడ్డ భువనగిరి కోటపై ఎర్రజెండా ఎగరవేయాలని ఎండి జాంగిర్ గారు సుత్తి కోడలు నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించడం కోసం పార్లమెంట్ అభ్యర్థిగా ఈనెల 19న భువనగిరి పట్టణంలో ప్రజలంతా పేర్చుకుని నామినేషన్ కార్యక్రమానికి బచ్చన్నపేట మండల ప్రజలు వేలాదిగా తరలి రావాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండలనాయకులు తాడేం రాములు పర్వతం నర్సింహులు, సమ్మయ్య,బాలరాజు,మనోహర్, కరుణాకర్, పాల్గొన్నారు.

# సుశిక్షితులైన సైనికుల్లా సమరోత్సహంతో పని చేయాలి

-ప్రతి గుమ్మాన్ని టచ్ చేయాలి

-కార్యకర్తలే రథసారథులు

-కార్యకర్తలపై ఈగ వాలినా సహించను

-నామను గెలిపించి కేసీఆర్ కు మద్దతుగా నిలవాలి

-ఖమ్మంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ప్రతి కార్యకర్త సుశిక్షితుల్కైన సైనికుల్లా ప్రజా క్షేత్రంలో పని చేసి తన విజయానికి శ్రమించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని మమత ఆస్పత్రి ప్రాంగ ణంలో మంగళవారం పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన పార్టీ ఖమ్మం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నామ మాట్లాడారు. బూత్ స్థాయి మండల స్థాయి కమిటీలు వేసుకుని ప్రతి ఇంటికి వెళ్ళి కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించి చ్కైతన్యపర్చి ఓట్లను సమీకరించాలని పేర్కొన్నారు. ప్రతి గుమ్మాన్ని సందర్శించి అన్నదమ్ముల్లా పని చేసి తన గెలుపునకు కృషి చేయాలన్నారు.కార్యకర్తలే పార్టీ రథసారథులని వారి కృషి వల్లనే తమకు పదవులు వచ్చాయని వారి వల్లనే ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు.కార్యకర్తలపై ఈగ వాలినా సహించేది లేదన్నారు. అధికారం లేకపోయినా వారికి ఈ అయి దేళ్లు అండగా ఉండి,కష్టకాలంలో ఆదుకుంటానని చెప్పారు. పార్లమెంట్లో తెలంగాణ వాణి వినిపించే సత్తా ఒక్క బీఆర్ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని ఆ రెండు పార్టీల వారు తెలంగాణ ప్రయోజనాలు గురించి పట్టవని ఏనాడు పార్లమెంట్లో తెలంగాణ గురించిన మాట్లాడలేదని కానీ ఇక్కడకు వచ్చి, ఓట్లు మాత్రం అడుతున్నారని అన్నారు. ప్రజలు ఆలోచించాలన్నారు.ప్రస్థుత సమయంలో తెలంగాణ గొంతుకల్కె మాట్లాడే ందుకు బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైనా ఉందని చెప్పారు. మాయ మోసపు మాటలు చెప్పి 420 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి తిలోదకాలు ఇచ్చిన అసమర్ధ కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని నామ అన్నారు.కాంగ్రెస్ చేసిన మోసాన్ని గ్రహించిన ప్రజల్లో మార్పు వచ్చిందని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రభు త్వాన్ని ఎండగట్టి,సమరోత్సాహంతో పని చేయాలన్నారు.అధికారంలో లేమని అధ్కైర్యపడొద్దని అయిదేళ్లు మీకు అండగా ఉండి ఆదుకుంటానని నామ భరోసా నింపారు.దేనికీ భయపడే ప్రసక్తే లేదని ఇప్పుడే జ్కైలుకు వెళ్ళి పార్టీ కార్యకర్తలను కలిసి ధ్కైర్యం చెప్పి వచ్చానని స్పష్టం చేశారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలు ఇక నిశ్శబ్దాన్ని వీడి ప్రజాక్షేత్రంలోకి దూకి నామ విజయానికి పని చేయాలని అన్నారు. కొందరు స్వార్ధంతో పార్టీని వీడిపోయినా నామ నాగేశ్వరరావు కష్టకాలంలో కేసీఆర్‌కు అండగా ఉండి తనను నమ్ముకున్న ప్రజలతోనే ఉన్నారని ఆయన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని అన్నారు.ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఎక్కడి వారు అక్కడ ఉవ్వెత్తున కదలి నామకు విజయాన్ని చేకూర్చాలన్నారు.జాతిపిత లాంటి నాయకుడు కేసీఆర్ అని రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన కేసీఆర్‌ను దూరం చేసుకున్నందుకు ఇప్పుడు ప్రజలు ఎంతో బాధపడుతున్నారని చేసిన తప్పిదాన్ని గ్రహించి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ది చెప్పేందుకు ఎదురు చూస్తున్నారని అన్నారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ కేసీఆర్‌ను దూరం చేసుకున్నందుకు ప్రజలు నాలిక్కరుసుకుని బాధపడుతూ కసిగా ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కేసులకు భయపడే ప్రసక్తేలేదని అందరం కలిసి సమైఖ్యంగా సంఘటితంగా పని చేసి నామ నాగేశ్వరరావును గతానికి మించిన మెజార్టీతో గెలిపించుకుందామని స్పష్టం చేశారు. నామ గెలిస్తే కేసీఆర్ సంతోషపడతారని మనకు మంచి గౌరవం దక్కుతుందన్నారు. పార్లమెంట్లో తెలంగాణ గళాన్ని వినిపించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడిన నామ గెలుపు కోసం అందరం సర్వశక్తులు ఒడ్డి పని చేయాలని వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పువ్వాడ అజయ్‌కుమార్ నేతృత్వంలో నామ నాగేశ్వరరావును వద్దిరాజు రవిచంద్రను శాలువతో ఘనంగా సన్మానించారు.పార్టీ పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ డీసీసీబీ మాజీ ఛ్కైర్మన్ కూరాకుల నాగభూషణం మాజీ ఏఎంసీ ఛ్కైర్మన్ ఆర్జేసీ కృష్ణ సుడా మాజీ ఛ్కైర్మన్ బచ్చు విజయకుమార్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛ్కైర్మన్ ఖమర్ పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ మోతారపు సుధాకర్ పార్టీ రఘునాథపాలెం మండల అధ్యక్షులు వీరూనాయక్ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ వలరాజు రుద్రగాని శ్రీదేవి జ్యోతిరెడ్డి గాదె అమృత ప్రసన్న నాగండ్ల జ్యోతి డోలే లక్ష్మీ సరిపూడి సతీష్, రుద్ర ప్రదీప్ తోట ఉమారాణి జశ్వంత్ రవి మాటేటి అరుణ ధనాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి సెగ్మెంట్లో భారీ మెజారిటీతో చేవెళ్ల ఎంపీ స్థానం గెలిచి కాంగ్రెస్ జెండాఎగురవేస్తాం. వి. పూజిత జగదీశ్వర్ గౌడ్, సీత రంజిత్ రెడ్డి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చేవెళ్ళ పార్లమెంట్ పరిధిలో శేరిలింగంపల్లి సెగ్మెంట్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారం ముమ్మరంగా దూసుకు పోతుంది చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి.డాక్టర్.జి.రంజిత్ రెడ్డికి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు.మంగళ వారం రోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ నందు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సతీమణి శ్రీమతి.సీత రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు ,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ నాయకులు,డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు,మహిళల అధ్యక్షులు, పాల్గొన్నారు..

# సంపూర్ణ వికసిత భారత్ ప్రధాని నరేంద్రమోదీ గారి లక్ష్యం - కొండేటి శ్రీధర్

**వర్ధన్నపేట : అక్షిత ప్రతినిధి.**

సంపూర్ణ వికసిత భారత దేశ నిర్మాణం కోసం ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను బూత్ స్థాయి వరకు తీసుకెళ్ళి దిశగా వర్ధన్నపేట మున్సిపాలిటీ 3వార్డ్ కొండేటి అనిత సత్యం ఆధ్వర్యంలో కేంద్రంలో మూడవసారి నరేంద్రమోదీ ప్రభుత్వ ఏర్పాటు కోసం వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శ్రీ ఆరూరి రమేష్ ని గెలిపించడానికి వర్ధన్నపేట పట్టణ 3 వార్డ్ లో నిర్వహించిన బిజెపి బూత్ విజయ సంకల్ప అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసన సభ్యులు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్. ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీధర్ గడప గడపకు తిరుగుతూ గత పదేళ్ళలో నరేంద్రమోదీ గారి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ అహర్నిశలు దేశ ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడుతున్న నరేంద్రమోదీ ప్రభుత్వ ఏర్పాటు కోసం వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ని గెలిపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో పట్టణ పూర్వ అధ్యక్షులు కొండేటి సత్యం,పట్టణ అద్యక్షులు గిరిప్రసాద ,సోషల్ మీడియా కన్వీనర్ బల్లె విక్రమ్ ,దినేష్,గణేష్,అశోక్,నగేష్,పవన్ పాల్గొన్నారు..



# ఉపాధీ హామి పని ప్రదేశాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఉపాధీ హామి పని ప్రదేశాల్లో మౌళిక సదుపాయాల కల్పన చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు.మంగళవారం కలెక్టర్ రఘునాథపాలెం మండలంలోని వేపకుంట్ల గణేశ్వరం గ్రామాల్లో పర్యటించి ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో సౌకర్యాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. చెరువు పూడికతీతలో తీసిన మట్టిని రైతులు పొలాలకు తీసుకువెళ్తున్నది అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో నీడ త్రాగునీటి సదుపాయం కల్పించాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ డిఆర్డీఓ సన్యాసయ్య అధికారులు తదితరులు ఉన్నారు.



# నామినేషన్ల ప్రక్రియకు అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం/ అక్షిత బ్యూరో :

నామినేషన్ల ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం రిటర్నింగ్ అధికారి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని నూతన కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో పరిశీలించాల్సిన పత్రాలు అభ్యర్థులకు అందించాల్సిన సూచనలు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు తదితర అంశాలను ఆయన అధికారులకు వివరించారు. లోక్ సభ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరోజు ముందు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాలని స్క్రూటిని ప్రారంభం కంటే ముందే అఫిడవిట్ కరెక్షన్స్ డిపాజిట్ సొమ్ము, కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. స్క్రూటినీ కంటే ఒకరోజు ముందే అభ్యర్థి ప్రతిజ్ఞ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ఫారం 2 ఏ అఫిడవిట్ ఫారం 26 ద్వారా సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. అభ్యర్థుల ప్రతిపాదకులు తప్పనిసరిగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఓటర్లుగా ఉండాలని అభ్యర్థి వయసు కులం వివరాలు నామినేషన్ పేపర్ పై నమోదు చేయాలని రాజకీయ పార్టీల తరఫున నమోదు చేసే అభ్యర్థులు వారి డిక్లరేషన్ ఫారం సమర్పించాలని ఆయన అన్నారు. అభ్యర్థి అఫిడవిట్ ఫారం 26 లో పార్టీ పేరు, పార్లమెంటరీ నియోజకవర్గం పేరు రాష్ట్రం పేరు ఓటరు జాబితాలో పార్ట్, క్రమ సంఖ్య వివరాలు, పెండింగ్ క్రిమినల్ కేసులు వివరాలు ఆస్తులు వివరాలు, అప్పుల వివరాలు, వృత్తి, విద్యార్హతలు మొదలగు అన్ని వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థి దాఖలు చేసిన అఫిడవిట్లో ప్రతి పేజీ పై అభ్యర్థి సంతకం చేసి ఉండాలని అఫిడవిట్ నోటరీ చేయాలని లేదా కమీషనర్/ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు ప్రమాణం చేయాలని అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ తీసుకోవాలని అన్నారు. నామినేషన్ తీసుకున్న తర్వాత రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అఫిడవిట్ లో అన్ని కాలంలు నింపి ఉన్నాయా ధృవీకరించిన ఓటరు జాబితా కాపీ (అభ్యర్థి ఇతర నియోజకవర్గ ఓటర్ అయితే) ఫారం ఏ ఫారం బీ కుల ధ్రువీకరణ పత్రం డిపాజిట్ ప్రతిజ్ఞ అంశాలను పరిశీలించి చెక్ లిస్ట్ జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టంగా నామినేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలని నామినేషన్ ప్రక్రియ లో పని చేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి అంశాన్ని శ్రద్ధతో పరిశీలించాలని నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. నామినేషన్ దాఖలుకు అభ్యర్థులని రిటర్నింగ్ అధికారి ఛాంబర్ కు పంపడంలో ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలని బందోబస్తు విషయంలో అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్ యువరాజ్ మిర్నల్ శ్రేష్ఠ జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి అదనపు డిసిపి ప్రసాద రావు జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్ కలెక్టరేట్ ఏవో అరుణ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్ రాంబాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి విజయం కోసం దిశా నిర్దేశనం ...

ఉప్పల్ అక్షిత ప్రతినిధి...

కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బి.ప్రశాంత్ గౌడ్ వారి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మల్కాజిగిరి ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి విజయం కోసం సైనికుని వలే ప్రతీ ఒక్కరూ కష్ట పడి పనిచేయాలని దిశా నిర్దేశనం చేసారు. మల్కాజిగిరి ఎంపీ స్థానం కాంగ్రెస్ కైవసం చేసుకుని తీరుతుందని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రజల కు 120 రోజులలో చేరువై, మంత్రులు, ఎమ్మెల్యేలు అందుబాటు లో ఉండి వారి సమస్యలను తీర్చుతున్న ప్రజా ప్రభుత్వం ను ప్రజలు తప్పకుండా అదరిస్తుందని పూర్తి విశ్వాసం నీ అయన వ్యక్తం చేశారు. యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు మందముల ప్రవీణ్ రెడ్డి స్వగృహం లోమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అలాగే రాబోయే ఎంపీ ఎలక్షనలో డివిజన్లో కార్యకర్తలతో కలిసి ఎలా పనిచేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో విట్టల్ నాయక్,ప్రధాన కార్యదర్శి వికాస్, నాగరాజు గౌడ్, ఇమ్రాన్ లు పాల్గొన్నారు.



# నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా చూడాలి....

### ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు ఉపాధి హామీ కూలీలు పనిచేయాలి...

### లక్ష్మాపూర్ అంగన్వాడి సెంటర్ తనిఖీ...

### ఎంపీడీవో రఘురామకృష్ణ...





జనగామ/ బచ్చన్నపేట/ బండ నాగారం, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లోని పల్లెప్రకృతి వనాలు, నర్సరీల్లో ఉన్న మొక్కలు, చెట్లు ఎండిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రఘురామకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన బండ నాగారం లక్ష్మాపూర్ గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు నర్సరీలలోని మొక్కలను ఉపాధి హామీ పని కూలీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ నెలలోనే ఎండలు విపరీతంగా కొడుతున్న తరుణంలో పంచాయతీ కార్యదర్శులు మొక్కలకు నీళ్ల ఉదయం ఎండ రాకముందుకు, సాయంత్రం ఎండ చల్లబడ్డ తర్వాత పట్టాలన్నారు. మండలంలోని ప్రతి ఒక్క నర్సరీలో శ్రద్ధగా నీళ్లు పట్టి ఒక్క మొక్క కూడా ఎండిపోవద్దన్నారు. వర్షాలు పడేదాక ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రోడ్లకు ఇరుపక్కల చెట్లు పెట్టిన గుంతలలో పిచ్చి మొక్కలు ఉంటే తొలగించి గుంతచేసి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలన్నారు.



**లక్ష్మాపూర్ లో అంగన్వాడి సెంటర్ తనిఖీ... ఒక్క టీచర్,ఒక్క బాలుడు..**

బచ్చన్నపేట మండలంలోని బండ నాగారం ఆమ్లెట్ అయినా లక్ష్మాపూర్ గ్రామంలో మంగళ వారము ఎంపీడీవో రఘురామకృష్ణ అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేయగా ఓకే టీచర్, ఒకే బాలుడు, ఒక గుడ్డును పట్టుకొని పరిశీలిస్తున్న ఎంపీడీవో...

**ఉపాధి కూలీలు శ్రద్ధగా పనిచేయాలి...**

మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనుల కూలీలకు ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు పని చేస్తే ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారము ఒక రోజుకు 300 రూపాయల చొప్పున కొలతల ప్రకారము తీసుకోవచ్చు అన్నారు. మండలం లోని బండ నాగారం గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఎండలు బాగా కొడుతున్న క్రమంలో ఉదయం చల్లపూట వచ్చి పనిచేసుకోవాలన్నారు. వీలైతే సాయంత్రం నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు కూడా ఉపాధి కూలీలు పని చేసుకుంటే గిట్టుబాటువు అవుతుందన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శు లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# డిప్యూటి మేయర్ భర్త బెదిరింపులు

## -నాకు న్యాయం చేయమంటున్న భాధితుడు షేక్ వలీ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం డిప్యూటి మేయర్ భర్త బెదిరింపులకు పాల్పడుతున్నాడని తనకు న్యాయం చేయాలని బాధితుడు 4వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ వలీ ఆవేధన వ్యక్తం చేశారు.నిన్న ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో వలీ మాట్లాడుతూ తాను ప్రభుత్వ అనుమతులతో టెండర్ ప్రకారం మున్సిపాలిటి పరిధిలో 2023 లో లీగల్ గానే నేను షాపు పొందితే ఆనాడు బిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన డిప్యూటి మేయర్ భర్త నేడు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ తనపై అక్కస్సుతో నాకు వచ్చిన మున్సిపల్ షాపును కావాలనే దురుద్దేశంతో కక్ష్యపూరితంగా నా షాపును క్యాన్సిల్ చేయించినని నన్ను బెదిరిస్తూ తనను వచ్చి కలవాలని కలవకపోతే మరోలా ఉంటుంది ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతూ నాపై దూష పదజాలాలు వాడిన ఖమ్మం డిప్యూటి మేయర్ భర్తపై చర్యలు తీసుకోవాలని షేక్ వలీ ప్రభుత్వాన్ని కోరారు.తాను వాణిజ్య సముదాయాల భవనాలకు సైన్బోర్డ్స్ స్టీల్ లెటర్స్ వృత్తిని ఎంచుకుని జీవనం కొనసాగిస్తున్నానని ఈ నేపధ్యంలో ఆనాటి బిఆర్ఎస్ పార్టీ హయాంలో 2023 లో మున్సిపాలిటి పరిధిలో గల షాపును టెండర్ల ప్రకారం తాను అధికారికంగా లీగల్గా షాపును పొందానని అయితే నాపై కక్ష్యపూరితంగా అక్కస్సుతో ప్రస్తుత ఖమ్మం డిప్యూటి మేయర్ భర్త నాకు షాపు దక్కకుండా చేసేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నాడని ఆరోపించారు.తాను అధికారికంగా పొందిన షాపుపై తన అధికార పార్టీ జులుంను నాపై ప్రదర్శిస్తూ తనను కలవాలని తన డివిజన్లో షాపు వచ్చినందుకు ఆయనను ప్రదక్షిణలు చేసుకోవాలని కలవకపోతే ఆయనను అయ్యా అప్ప అని బ్రతిమిలాడుకోకపోతే నీ అంతు చూస్తానని చరవాణిలో తనను బెదిరించారని ఆరోపించారు.ఒకే సామాజిక వర్గం అయినప్పటికి కక్ష్యపూరిత ధోరణి తమపై వ్యవహరిస్తున్నందుకు బాధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.తాను అనధికారికంగా మున్సిపాలిటి పరిధిలో షాపును పొందితే డిప్యూటి మేయర్ భర్త నాపై ఎలాంటి చర్యలు తీసుకున్నా నేను సిద్ధంగా ఉన్నానని అయినా కూడా భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధికారులు సూచించిన విధంగా నడుచుకోవాలా ? లేదా ? వీరు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగ ప్రకారంగా నడవాలా ? అనేది సందేహంగా మారిందని ప్రభుత్వపరంగా లీగల్ గా వచ్చిన నా షాపు నాకు దక్కకుండా కుట్రపన్నుతున్న డిప్యూటి మేయర్ భర్త ముక్తార్ బెదిరింపుల నుండి నన్ను కాపాడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ విలేకర్ల సమావేశంలో చరణ్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గౌడ్ గెలుపుకై ఇంటింటా ప్రచారం

**చేర్యాల,ఏప్రిల్ 16 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో భువనగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకై, బిజెపి నాయకులు ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్ మహాశయులను కలిసి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేసి బూర నర్సయ్య గౌడ్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు సురేష్ గౌడ్,బీజేపీ చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, బూత్ అధ్యక్షులు బండారి ఐలయ్య,యసరేణి శ్రీనివాస్, నాయకులు యాసరేణి లక్ష్మీపతి, కాల్వ మహేష్,వజ్రోజు చంద్రశేఖర్, బొజ్జ కృష్ణ ప్రసాద్ తదిరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్ధిగా బరిలో ఉంటా

## -తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**



పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థిగా ఖమ్మం నుండి బరిలో ఉంటున్నట్లు తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ రాష్ట్ర సమన్వయకర్త మద్దిశెట్టి అజయ్ బాబు నిన్న ప్రకటించారు.ఖమ్మం నగరంలో ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అజయ్ మాట్లాడుతూ తాను బీసి వర్గానికి చేందిన వ్యక్తినని తెలంగాణ ఉధ్యమం లో కీలకంగా పనిచేశానని ఖమ్మం జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీలకు సీట్లు దక్కకుండా కాంట్రాక్టర్లు అగ్రవర్ణాలవారే అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలో కేవలం రెడ్డి వర్గం నేతలే ఆదిపత్యం చలాయించే ధోరణి ని తీవ్రంగా ఖండించారు.సత్తుపల్లిలో ఓ మంత్రి కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉండాల్సింది పోయి ఓటు వేసిన ఎస్సీ ఎస్టీ కార్యకర్తలు నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. అత్యధిక మెజార్టీ ఓట్లు కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజనులందరూ ఒకే తాటిమీద ఉండి మన ఓట్లు మనమే వేసుకుని బహుజన రాజాధికారం తెచ్చుకుని రాజ్యాంగాన్ని మారుస్తానని చేప్పే పార్టీకి మరియు అగ్రకుల ధోరణి చూపిస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నాకు మద్దతుగా బహుజన ముక్తి ఆల్ ఇండియా పార్టీ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్ తెలుపుతు న్నారని అన్నారు. తెలంగాణ యూత్ జాయింట్ యాక్షన్ కమిటీ మరియు క్రిస్టియన్ ముస్లిం దళిత డిఫెక్స్ పోర్స్ రాష్ట్ర నేతలు డి నవీన్ నాయక్ షేక్ జాన్ పాషా మద్దతుగా ఉన్నారని తెలిపారు.మహబూబాద్ పార్లమెంటు నియోజవర్గం ఎంపీ అభ్యర్థిగా కొనక రామదాసు నాయక్ ను ప్రకటిస్తున్నామని తెలిపారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశ ప్రజల భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన ఎన్నికలు అని మతం పేరుతో బిజెపి ప్రాంతం పేరుతో బిఆర్ఎస్ కులం పేరుతో కాంగ్రెస్ పార్టీలు ప్రజలను అడ్డుపెట్టుకుని మభ్యపెడుతూ ఓట్లు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారి వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. ఓటు ఎవరికి వేయాలో ప్రజలే నిర్ణయిస్తారని పేర్కొన్నారు.కేవలం వెనకబడిన ప్రజల సంక్షేమం కొరకు మరియు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రాజ్యాంగ రక్షణ కొరకు ప్రాథమిక హక్కులను కాపాడుకొనేందుకు ఈ ఎన్నికల్లో నిలబడుతున్నామని తెలియజే శారు.మతం పేరుతో క్రైస్తవులపై ముస్లింసులపై జరుగుతున్న దాడులు అలాగే కులం పేరుతో ఎస్సీ ఎస్టీ బీసీలపై అన్ని రాజకీయ పార్టీల ధమనకాండ జరపడం హేయబద్ధమన్నారు.ప్రజాస్వామ్య దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చాలని బిజెపి ఆర్ఎస్ఎస్ ల కుట్రను అడ్డుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ యం రాష్ట్ర నేత రాజులపాటి ఐలన్న వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రమేష్ స్టేట్ లీడర్ కూనం సూరయ్య మరియు రచ్చ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి..

## పార్లమెంట్ నకరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దూలం వెంకటరమణ, రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి మల్లారెడ్డి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 17న భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని పార్లమెంట్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దూలం వెంకటరమణ, రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి మల్లారెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిపి గార్డెన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. శాసనసభ ఎన్నికల మాదిరిగానే మండల వ్యాప్తంగా 509 బూత్ కమిటీల ద్వారా 800 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపుకై సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఓట్లతో గెలుపు తథ్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ భారీ మెజార్టీ సాధించారని నేడు కూడా గెలుపొందడం ఖాయమని అన్నారు. గతంలో ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. కేవలం సోషల్ మీడియా ద్వారానే ప్రచారం చేసుకుంటూ హంగు ఆర్భాటాలకే తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులగా పనిచేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించు కోవాలని పిలుపునిచ్చారు. పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, నాయకులు గంగుల వెంకట రాజి రెడ్డి, జినుకల ప్రభాకర్, కునూరు సాయి కుమార్ గౌడ్, పున్న జగన్మోహన్, మేడి రవిచంద్ర, వనం చంద్రశేఖర్,గోదాసు పృథ్వీరాజ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని రూరల్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. మండలంలోని వెంకటాద్రి పాలెం గ్రామానికి చెందిన మెదుగు శ్రీకాంత్ వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి నిడ్మనూరు మండలంలోని ముకుందపురం గ్రామానికి చెందిన డ్రైవర్ నరేందర్ టీఎస్ 05 యూడి 7213 గూడ్స్ వాహనంలో 60 బస్తాలలో 30 క్వి%శీ%టాళ్ల పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా అందిన సమచారం మేరకు మాటు వేసి వెంకట్రాద్రిపాలెం వద్ద పట్టుకున్నట్లు రూరల్ ఎస్ఐ నరేశ్ తెలిపారు. డ్రైవర్ ను అరెస్టు చేసి బియ్యంతో పాటు వాహనాన్నీ స్వాధీన పర్చుకునట్లు తెలిపారు. కేసు నమోదు దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

